# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 20 సెప్టెంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08






# కన్నుపడితే కబ్జా




## రంగంలోకి ప్రైవేటు వ్యక్తులు

- కీలక టీడీపీ నేతల పేర్లతో బెదిరింపులు
- ప్రభుత్వ స్థలమని తెలిస్తే కబ్జానే..
- వై-జంక్షన్ కబ్జా కనిపించిన ఉదాహరణ మాత్రమే
- అధికారులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులు మాయం చేసిన కబ్జాదారులు
- నగరంలో 100 స్థలాల్లో కనిపించని హెచ్చరిక నోటీసు బోర్డులు
- వీటిపై నోరు మెదపని రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు..

కడప బ్యూరో - మేజర్ న్యూస్

గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు ఇష్టానుసారంగా భూ కబ్జాలకు పాల్పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేసి దోచుకున్నారు. ఇదీ టీడీపీ నేతల వరస. ఎన్నికలకు ముందు, తరువాత ఇవే ఆరోపణలు.. అరుపులు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టీడీపీ నేతలు అంతకు మించి వ్యవహరిస్తున్నారు. కడప నగరంలో ఇటీవల మళ్ళీ కబ్జాల పర్వం మొదలైంది. టీడీపీ నేతలుగా చెప్పుకుంటూ కొంతమంది బృందంగా ఏర్పడి రంగంలోకి దిగారు. పార్టీ ముఖ్య నేతల పేర్లు చెప్పి బహిరంగంగానే వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. రూ.కోట్ల విలువైన స్థలాలను కొల్లగొడుతున్నారు. ప్రభుత్వ స్థలాలుగా నిర్ధారిస్తూ రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులను తొలగించి విలువైన స్థలాలను కబ్జా చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండు - అప్సరా థియేటర్ కూడలికి మధ్య వై-జంక్షన్ వద్ద ఇటీవల రూ.5కోట్ల విలువైన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించడం ఉదాహరణ మాత్రమే. నగరంలో ఇటీవల కొద్ది మాసాలుగా ఈ తరహా వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయి.

2లో

### వాటికి దిక్కెది..?

కబ్జా పరిసమాప్తం అయ్యాక నిద్రలేచిన రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు రెండేళ్ల క్రితం మిగిలిన 2, 5, 10 సెంట్ల విస్తీర్ణంలోని స్థలాలను కాపాడుకునేందుకు నోటీస్ బోర్డులు ఏర్పాటు చేశారు. మాంసం తినగా మిగిలిన బొక్కల కోసం అధికారులు ప్రాకులాడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కడప నగర పరిధిలో 100 స్థలాల్లో అధికారులు నోటీసు బోర్డులు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి.. ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. అంటూ ఆయా సర్వే నెంబర్లు క్రోడీకరిస్తూ బోర్డులు నాటారు. అయితే గత కొద్ది మాసాలుగా చాలా ప్రాంతాల్లో ఈ బోర్డులు మాయమయ్యాయి.

# ఉల్లి మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి




కడప ప్రతినిధి – మేజర్ న్యూస్

జిల్లాలో పండించిన ఉల్లి పంటను. రైతులకు నష్టం వాటిల్లకుండా మార్కెటింగ్ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలను చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితి సింగ్ లతో కలిసి ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి పంట కొనుగోలుకు సంబంధించి జిల్లాలోని ఉల్లి ట్రేడర్లతో సమావేశం ఏర్పాటు చేసి,ప్రస్తుత రైతుల పరిస్థితి దృష్ట్యా ఉల్లి కొనుగోలుపై వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న రైతుల నుండి.. అధిక లాభాలను ఆశించారాదని జిల్లాలోని ఉల్లి ట్రేడర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. నష్టాల బాటలో ఉన్న రైతులకు ట్రేడర్లు ఆర్థికంగా అండగా ఉండాలే తప్ప.. అధిక డిమాండ్ చేయకూడదని జిల్లా కలెక్టర్ ట్రేడర్లను ఆదేశించారు. రైతులు, వ్యాపారస్తులు.. ప్రభుత్వంతో సమన్వయంగా మార్కెటింగ్ చర్యలు ...వార్త 2వ పేజీలో

## మెడికల్ కాలేజీలపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వైసిపి నిరసనలు

- పేద ప్రజలకు ఉచిత వైద్యం లక్ష్యంగా 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన జగన్మోహన్ రెడ్డిది
- పేద ప్రజలకు వైద్య, విద్య సంక్షేమ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది
- పిపిపిల పేరుతో పెట్టుబడుదారులకు దోచేందుకే చంద్రబాబు ప్రయత్నం
- కదం తొక్కిన వైకాపా యువత విద్యార్థి విభాగాలు

6లో..




## స్కూలా... జలసంద్రమా?

అజాద్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల పరిస్థితి దయనీయం



5లో

## మురారిచింతల సచివాలయ ఉద్యోగుల లక్ష్యం..!

- 11:00 గంటలు అవుతున్నా తెరుచుకోని కార్యాలయం
- సచివాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోని అధికారులు



సచివాలం తెరవకపోవడంతో నిరీక్షిస్తున్న ప్రజలు

2లో

# ఉల్లి మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా జిల్లాలో ఉల్లి నిల్వకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని మార్క్ ఫెడ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతులు పండించిన ఉల్లి పంటను మార్కెటింగ్ చేయడంలో ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకు ఎలాంటి చర్యలను అవలంభిస్తే అనుకూలంగా ఉంటుంది ? అనే అంశంపై.. చర్చించడం జరిగింది. ఎపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు.. జిల్లా యంత్రాంగం ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడుతోందని కూడా తెలిపారు. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇంకా ఉల్లి పంట కోతకు సిద్ధంగా ఉందని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపత్యంలో పంట దిగుబడిని ఎలా సంరక్షించుకోవాలి..? ఒక్కసారిగా అధిక పంట యార్డులకు చేరితే దాన్ని ఎలా మార్కెటింగ్ చేయాలి..? అనే అంశాలను రైతులు, ట్రేడర్లతో చర్చించి.. ఉల్లి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నాణ్యతను పరిగణలోకి తీసుకుని ఈ కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి, ఉల్లి ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మూలించాలి

**కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి**



**బద్వేల్, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా అవకతవక లను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మూలించాలని అదేవి ధంగా భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ ఉద్యమంలో భాగంగా, ఏఐసిసి మరియు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు బద్వేల్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అన్ని మండలాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అందులో భాగంగా ఓటర్లకు సంబంధించి లక్ష సంత కాలను ఓటర్ వివరాలతో పాటు సేకరించాలని సూచించారు.బద్వేల్ నియోజకవర్గం లో ప్రతి మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండే విధంగా ఎలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమా న్ని కూడా చేయాలని అక్కడున్న ఓటర్ల వివరాలతో పాటు వాళ్ళ సంతకా లను సేకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అచ్యుత రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి, బద్వేల్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహ, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు పుల్లురు పెద్ద ఖాజవల్లి, గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ,బి. కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసుబ్బయ్య, బాబు, శేఖర్‌రెడ్డి, అస్లాం, నాయబ్ రసూల్ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పగిరిలో 21న సామూహిక పిండ ప్రదానం

**మహాలయ అమావాస్యకు రుద్రపాదంలో ప్రత్యేక కార్యక్రమం**
**ఆలయ ఈవో శ్రీనివాసులు**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** పుష్పగిరి రుద్రపాదం వద్ద మహాలయ అమావాస్యకు పిండ ప్రధాన కార్యక్రమం ఉదయం 8 గంటలలోపు హాజరు కావాలని ఆలయ అధికారులు తెలిపారు, ఈనెల 21వ తేదీన వల్లూరు మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్ర మైన పుష్పగిరి కొండపై రుద్రపాదం వద్ద సామూహిక పిండ ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నారు, మహాలయ అమావాస్య సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈ సారి కూడా ఘనంగా చేప డుతున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు, చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి తెలి పారు, పితృదేవతల ఆరాధన కోసం వచ్చే భక్తులు ఉదయం 8 గంటలలోపు దేవస్థానానికి చేరుకోవాలని సూచించారు, పిండ ప్రదానం కోసం అవసరమైన సామాగ్రిని భక్తులు తమతో తీసుకురావాలన్నారు. కార్యక్రమానంతరం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు..

# కన్నుపడితే..కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

కడప నగరంలో కబ్జాల పర్వం మళ్లీ మొదలయ్యింది. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు విలువైన ప్రభుత్వ భూములను తప్పుడు రికార్డులతో ఆక్రమించగా, ప్రస్తుతం కొంతమంది కూటమి నేతలు కూడా అదే దారిలో నడుస్తున్నారు. నగరంలోని ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని కబ్జా చేసే పనిలో పడ్డారు. రెవెన్యూ అధికారులు కూడా వారికే వంత పాడుతున్నారు. ఫలితంగా రూ.కోట్ల విలువైన భూములు కళ్ళముందే కబ్జాకు గురవుతున్నాయి. ఆర్టీసీ బస్టాండు - అప్సరా సర్కిల్ మధ్య వై-జంక్షన్ వద్ద గల 9 సెంట్ల ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. ఈ స్థలం విలువ రూ.5 కోట్లకు పైమాటే. 20 సంవత్సరాలుగా ఈ స్థలాన్ని ఆక్రమించడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఇది కుంట స్థలం. డ్రైనేజీ నీరు నిలిచేంది. అయితే మృత్యుంజయకుంట పూర్తిగా ఆక్రమణకు గురవుతూ చివరకు అది మిగిలింది. విలువైన ఈస్థలాన్ని అక్రమంగా కట్టబెట్టే ప్రయత్నం చేసిన ఓ తహసీల్దారు సైతం గతంలో సస్పెండ్ అయ్యారు. ప్రభుత్వ అవసరాల కోసం ఈస్థలాన్ని వినియోగించాలని అధికారులు నిర్ణయించారు. అయితే తాజాగా కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు మళ్లీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఇటీవల ఈ స్థలం చుట్టూ ప్రహారిగోడ నిర్మించేందుకు ప్రయత్నించారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ స్థలంలో ఇది ప్రభుత్వ స్థలం అంటూ అధికారులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులను కబ్జాదారులు తొలగించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ కబ్జా పర్వం ఉదాహరణ మాత్రమే. నగరంలో ఇటీవల కొద్ది మాసాలుగా ఈ తరహా వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయి.

### 100 స్థలాల్లో నోటీసు బోర్డులు ఏమాయ్యాయి?..

కడప పట్టణంలోని చిన్నచౌక్ ప్రాంతంలో గల మృత్యుంజయకుంట, మారుతి నగర్, భాగ్యనగర్ కాలనీ, ప్రకాష్ నగర్, పకీరు పల్లె, ముత్రాస్ పల్లె, బుడ్డాయిపల్లె, తిలక్ నగర్, రామకృష్ణ నగర్, నిరంజన్ నగర్ తదితర ప్రాంతాల్లో రూ.కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలు ఉండేవి. మృత్యుంజయ కుంట మురికికుంటగా దర్శనమిస్తూ ఉండేది. అయితే కబ్జాదారులు చెర పట్టి సెంటు కుంట స్థలం కూడా లేకుండా చేశారు. భారీగా ఇళ్లను నిర్మించారు. పక్కనే ఉన్న మారుతి నగర్ పరిస్థితి కూడా అదేవిధంగా తయారైంది. పూర్తిగా కబ్జాకు గురైంది. స్మశాన స్థలం సైతం నేతలు ఆక్రమించి ప్రహరీ గోడలు నిర్మించారు. ప్రకాష్ నగర్ లో కట్ట సైతం ధ్వంసం చేసి ఇళ్ళను నిర్మించారు. పక్కనే ఉన్న నిరంజన్ నగర్ లోనూ అంగుళం ప్రభుత్వ స్థలం కనిపించదు. ఇక తిలక్ నగర్, పకీరుపల్లి, ముత్రాస్ పల్లె, బుడ్డాయి పల్లె ప్రాంతాల్లోనూ కబ్జారాయిళ్ళు రెచ్చిపోయారు. ముఠాలుగా ఏర్పడి అందిన కాడికి దోచేశారు.

కబ్జా పరిసమాప్తం అయ్యాక నిద్రలేచిన రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు రెండేళ్ల క్రితం మిగిలిన 2, 5, 10 సెంట్ల విస్తీర్ణంలోని స్థలాలను కాపాడుకునేందుకు నోటీస్ బోర్డులు ఏర్పాటు చేశారు. మాంసం తినగా మిగిలిన బొక్కల కోసం అధికారులు ప్రాకులాడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కడప నగర పరిధిలో 100 స్థలాల్లో అధికారులు నోటీసు బోర్డులు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి.. ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. అంటూ ఆయా సర్వే నెంబర్లు క్రోడీకరిస్తూ బోర్డులు నాటారు. అయితే గత కొద్ది మాసాలుగా చాలా ప్రాంతాల్లో ఈ బోర్డులు మాయమయ్యాయి. ఆ స్థలాలను చదును చేస్తున్నారు. మృత్యుంజయ కుంట, భాగ్యనగర్ కాలనీ, ఎన్జీవో కాలనీ, ప్రకాష్ నగర్, కలెక్టర్ కార్యాలయ సమీపంలోని నిరంజన్ నగర్ ప్రాంతాల్లో ఎక్కువగా ఈ నోటీస్ బోర్డులు అదృశ్యమయ్యాయి. కలెక్టర్ కార్యాలయానికి ఎదురుగా టీడీపీ నేతలుగా చెబుతున్న కొంతమంది 10 సెంట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపించాయి. గతంలో ఇదే స్థలం విషయంలో ఓ ఆర్ఐ సస్పెండ్ అయినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అది ప్రభుత్వభూమిగా నిర్ధారిస్తూ రెవెన్యూ అధికారులు బోర్డు నాటారు. ప్రస్తుతం ఇదే స్థలానికి కోర్టు లో ఉందంటూ కొందరు బోర్డు ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారింది. అదేవిధంగా ద్వారకానగర్, ఎన్జీవో కాలనీలోనూ కొంత మంది కబ్జాకు పాల్పడ్డారు. అక్కడ కూడా ఇది ప్రభుత్వ భూమి. ఇందులోకి ప్రవేశిస్తే శిక్షర్హులవుతారని గతంలో నోటీస్ బోర్డు ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం ఆ బోర్డును తొలగించి స్థలాలను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ఇలా కడప నగరంలోని పలు ప్రాంతాల్లో గతంలో రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులను తొలగించి, వాటిని మాయం చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఆక్రమణల్లో టీడీపీ నేతల పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

### స్పందించని రెవిన్యూ యంత్రాంగం...

గత కొద్దిరోజులుగా నగరంలోని ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా.. నోటీస్ బోర్డులను తొలగిస్తున్నా రెవెన్యూ, కార్పోరేషన్ అధికారులు మాత్రం స్పందించడం లేదు. టీడీపీ ముఖ్య నేతల పేర్లు చెప్పుకుంటున్న కొంతమంది చోటా మోటా నాయకుల కబ్జాలకు అధికారులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బోగస్ రికార్డులు సృష్టించేందుకు కూడా కొంతమంది అధికారులు ఆక్రమణదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ తమ వంతు వాటా దక్కించుకుంటున్నారు. వీటిని అడ్డం పెట్టుకుని రూ.కోట్ల విలువైన స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అయితే సర్వే చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడుకునే ప్రయత్నం చేయడం లేదు. కనీసం గతంలో ఏఏ ప్రాంతాల్లో నోటీస్ బోర్డులు ఏర్పాటు చేశామనే విషయాన్ని కూడా అధికారులు బహిరంగపరచటం లేదు. దీన్ని సాకుగా చేసుకుని చాలా చోట్ల నోటీస్ బోర్డులను అదృశ్యం చేశారు. గుట్టుగా సాగుతున్న ఈ వ్యవహారంపై కలెక్టర్ స్పందించాలని పలువురు కోరుతున్నారు. లేకుంటే కడప నగరంలో ప్రభుత్వ అవసరాలకు సెంటు స్థలం కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుంది.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం వైఫల్యం-జేఏసీ నాయకులు

**ఆర్టీపీపీ లో జేఏసీ నిరాహార దీక్ష**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** విద్యుత్ ఉద్యోగుల కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని జేఏసీ చైర్మన్ కృష్ణయ్య కన్వీనర్ రాఘవరెడ్డి కో చైర్మన్ శేషారెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం డాక్టర్ ఎం.వి.ఆర్ ఆర్టీపీపీ లో కొనసాగిన ఐదవ రోజు నిరసన కార్యక్రమం లో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 25 సార్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 15 నెలల్లో 15 సార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న డిఏలు వెంటనే విడుదల చేయాలని కాంట్రాక్టు కార్మికులకు బకాయిలు చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు అపరిమిత వైద్యం అందించి వెంటనే హెల్త్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులు ఇంకా ఉపాధి కోసం కాగితాలు పట్టుకొని చెప్పులు అరిగేదాకా తిరుగుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈనెల 15 వ తేదీ నుంచి 22 వరకు దశలవారీగా ఆందోళనలు చేపడుతున్నామని అందులో భాగంగానే 19న నిరాహార దీక్ష ప్రారంభించామని తెలిపారు. 22న భారీ ర్యాలీ నిర్వహిస్తామని అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే 23 సంఘాలు, కాంట్రాక్టు సంఘాలను సమన్వయపరచుకొని సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ జేఏసీ చైర్మన్ మహేష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలరావు, వైస్ చైర్మన్ రామలింగారెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీశ్వర్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల కాశి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేత సిద్దయ్యతో పాటు జేఏసీలో ఉన్న యూనియన్ల సంఘాల ప్రతినిధులు దీక్షలో పాల్గొన్నారు.

## మురారిచింతల సచివాలయ ఉద్యోగుల లక్ష్యం

లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలో మురారి చింతల సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం మరింత పెరిగిపోతోంది. ఉదయం 10 గంటలకు తెరవాల్సిన సచివాలయం 10:40కి సచివాలయం తెరిచారు.కానీ సచివాలయ స్టాఫ్ 11:20కి వచ్చారు. అయితే ఇష్టారీతిన విధులకు వచ్చి పోవడం, సచివాలయాలను తాళం వేసి ముందుగానే వెళ్ళిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయ సిబ్బంది కోసం ప్రజలు వారి పని వదిలి సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చింది. మండలంలోని పలు సచివాలయాలలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

**అధికారుల పర్యవేక్షణ లోపం:** ఉద్యోగులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటానికి కారణం పై అధికారుల పర్యవేక్షణ లోపమేనని ప్రజలు విమర్శిస్తున్నారు. సచివాలయాలు ప్రజల కోసం ఏర్పాటు చేసినవే. కానీ ఉద్యోగుల ఈ నిర్లక్ష్యం వల్ల ప్రజలు తిరిగి తిరిగి రావాల్సిన దుస్థితి ఏర్పడుతోంది అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు నిర్ణీత సమయాల్లో విధులకు హాజరు అవుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని మండలాధికారులను ప్రజలు కోరుతున్నారు.

**CHANGE OF SURNAME ANNOUNCEMENT IN PASSPORT**

I, Shaik Ongolu Khaja Mohiddin s/oShaik Ramthulla,residing at D.No.9/131B, Muslim Kota veedhi, porumamilla (vi,m), YSR Kadapa district AP, PIN: 516193 has a passport with the number K.8562470. The name on the passport is currently registered as "Ongolu Khaja Mohiddin" and this public notice is being issued for the pupose of correcting the name to " Shaik Ongolu Khaja Mohiddin"

# మైక్ ఇస్తే జగన్ అసెంబ్లీకి రావడానికి రెడీ

### జగన్ కు ప్రతిపక్ష హోదా కాదు ప్రతిపక్ష నేతకి ఇచ్చే సమయం మైక్ ఇవ్వండి
### పవన్ ఓజి సినిమా టికెట్ వెయ్యి, పులివెందుల మెడికల్ కాలేజీ ఎకరం స్థలం వంద
### జగన్ పై విషం చిమ్మడం ఏమిటి సమాధానం చెప్పండి:రెడ్యం సవాల్




**కడప - మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఉంటే, కేవలం 11 సీట్లున్న వైయస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేని నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతకు ఇచ్చే సమయం మైక్ జగన్ కు ఇవ్వకుండా తాము ప్రతిపక్ష నేత హోదా అడుగుతున్నట్లు... జగన్ పులివెందుల ఎమ్మెల్యే అంటూ విమర్శించడం ఏమిటని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి నిజంగా దమ్ముంటే ప్రతిపక్ష నేతకు ఇచ్చేంత సమయం అసెంబ్లీలో జగన్ కు మైక్ ఇవ్వాలని ఆయన సవాల్ విసిరారు. కడప నగరంలోని వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రెడ్య%శీ% విలేకరులతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్షం, 40 శాతం ఓట్లు సాధించిన వైఎస్ఆర్సీపీ లేకుండా అసెంబ్లీ నడపడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. మీకు జగన్ ఎదుర్కొనే దమ్ము లేక ప్రతిపక్ష నేతకు ఇవ్వాల్సిన సమయం మైక్ ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలు అసెంబ్లీ దృష్టికి తెచ్చేందుకు 5,10 నిమిషాలు చాలదనే, ప్రతిపక్షతకు ఇచ్చే సమయం జగన్ కోరుతున్నారు తప్ప ఆయనకు ప్రతిపక్ష నేత హోదా పై మోజు లేదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. పులివెందుల ఎమ్మెల్యే కు 11 సీట్లు వచ్చినా వైఎస్ఆర్సీపీ కి ఎందుకు భయపడుతున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గతం లో ప్రతి పక్ష నేతగా ఉన్న జగన్ కు 23సీట్లు ఉంటే జగన్ ఎదుర్కొనే దమ్ము లేక చంద్రబాబు నాయుడు సర్కార్ వారిలో కొందరిని టి. డి. పి లోకి తీసుకొని మంత్రి పదవులు ఇచ్చిన విషయాలను గుర్తుకు తెస్తూ అలాంటి మీరు చింతామణి శ్రీరంగనీతులు చెప్పడం , చిలుక పలుకులు పలకడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఓ.జి సినిమా టికెట్ ధర 1000 రూపాయలైతే... పులివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో ఎకరాను కేవలం 100 రూపాయలకు కూటమి నేతలు తమ అనుమాయులకు కట్టేందుకు నిర్ణయించడం ఏమిటని ఆయన నిలదీశారు. వంద కోట్లు విలువ చేసే పులివెందుల మెడికల్ కాలేజీ 50 ఎకరాల స్థలాన్ని కారు చవుకగా 5000 లకు కట్టబెట్టడాన్ని ప్రజలు అసహ్యహించు కుంటున్నందున జి. ఓ 590 నీ ఉపసంహరించి పులివెందుల మెడికల్ కాలేజీ తో పాటు అన్ని కాలేజీలను ప్రభుత్వపరం గా నిర్వహించాలని రెడ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బి. సి నేత మున్నెల్లి వెంకటసుబ్బయ్య (చిన్న) పాల్గొన్నారు.

## నీట మునిగిన విద్యుత్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్ఈ రమణ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** బుధవారం పట్టణంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన విద్యుత్ కార్యాలయాలను, ట్రాన్స్ ఫార్మర్ల ను శుక్రవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ఈ రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి గురైన విద్యుత్ కార్యాలయాలను ట్రాన్స్ ఫార్మర్ల ప్రాంతాలను స్వయంగా సందర్శించారు. నీటి ముంపు లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమై తాత్కాలిక కార్యాలయంలోకి మారాలని సూచనలు ఇచ్చారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలకు తెగిపోయిన విద్యుత్ లైన్లకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే సంబంధిత సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు నిరంతరం విద్యుత్ సేవలు అందించేందుకు ఏపీ ఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి కిరణ్ కుమార్, ఏఈలు చంద్ర, హరి, జిలాని ,సుమంత్ ,రామకృష్ణ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవాలో భాగమవ్వడం మనందరి బాధ్యత

### మున్సిపల్ కమీషనర్ రాముడు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప, పులివెందుల పట్టణ మున్సిపల్ కమిషనర్ రాముడుని ఆహ్వానించి వారి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతనీ, మరియు సి.టి.యు, పబ్లిక్ ప్రాంతాలను శుభ్రపరచాలని, పర్యావరణాన్ని సంరక్షిస్తూ ప్రస్తుతం వివిధ రకాల వ్యాధులు రోగాలు సంభవిస్తున్నాయని వాటి నుంచి దూరంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సాధ్యమని కమిషనర్ గారు వివరించారు. అంతే కాకుండా మన పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఏర్పాటు చేయడంలో మనము కూడా భాగమవ్వాలని, స్వచ్ఛత ఆశయాలను సాధించాలి అని ప్రతిజ్ఞా చేయించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు తమ కళాశాల లో పరిసరాలు శుభ్రం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల యన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్లు కళ్యాణి రెడ్డి, వెళవలి సుధీర్, పట్టణ మున్సిపల్ శాఖ సిబ్బంది, కళాశాల సిబ్బంది, వాలంటీర్లు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

## కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు వ్యాసరచన పోటీలునిర్వహించారు."10 సంవత్సరాల తర్వాత నీ జీవితం ఎలా ఉండాలని అనుకుంటున్నావు" అనే అంశంపై డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రథమ బహుమతి పొందిన ఎస్ నజిమునిస అనే విద్యార్థినికి కళాశాల చైర్మన్ డాక్టర్ దేశాయ్ మర్కారెడ్డి, కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డిల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేసి అభినందించారు.

## నూతన ఎస్పీని కలిసిన సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్స్ లీడర్స్



**కడప, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన షెల్కే నచికేత్ విశ్వనాథ్‌ను సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ లీడర్స్ మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువతో సత్కరించి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారితో సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ షేక్ నూర్ మహమ్మద్ అధ్యక్షతన పులివెందుల నుంచి జయరామిరెడ్డి, మైదుకూరు నుంచి గురివిరెడ్డి, ముద్దనూరు నుంచి శివ కిషోర్ రెడ్డి, ఎర్రగుంట్ల నుంచి శ్రీనివాసరెడ్డి, వేంపల్లి నుంచి భసిరెడ్డి, మరియు కడప డ్రైవర్ మిత్రులు అందరూ కలసి నూతనముగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ కి స్వాగతం పలుకుతూ డ్రైవర్ మిత్రుల సమస్యల పరిష్కారానికి సహాయం కావాలని వివరించడం జరిగినది. అందుకు ఎస్పీ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి మావంతు సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ లీడర్స్ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఆచార్యులు హేమాద్రికి డాక్టరేట్



**కడప ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగరంలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యునిగా పనిచేస్తున్న కె.హేమాద్రి కి తమిళనాడు రాష్ట్రంలోని వేల్స్ డీమ్డ్ విశ్వవిద్యాలయం వారు డాక్టర్ ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. సుధాకర్ రెడ్డి తెలిపారు.వేల్స్ డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు ఆచార్యులు డాక్టర్ ఎస్.అజిత్ అరుల్ డేనియల్ పర్యవేక్షణలో ఎక్స్పరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ మెకానికల్ అండ్ ట్రైబోలజికల్ క్యారెక్టర్ స్టిక్స్ ఆఫ్ అల్యూమినియం 6262 టంగస్టన్ కార్బైడ్ మాలిబ్డినం డై సల్ఫైడ్ మెటల్ మ్యాట్రిక్స్ కాంపో జిట్స్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను హేమాద్రి కి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, అన్నమాచార్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కళాశాల ఈడి చొప్పా అభిషేక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సుధాకర్ రెడ్డి , కళాశాల మెకానికల్ విభాగపు అధిపతి డాక్టర్ ఎం.మురళీమోహన్ నాయక్, కళాశాల ఏవో పి. రామసుబ్బారెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# దసరా ఉత్సవాలను జయప్రదం చేయాలి



**చెన్నూరు మేజర్ న్యూస్:** చెన్నూరు లోని స్థానిక పడమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 22 నుండి నిర్వహించే దసరా నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి కోరారు.శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అవతారంలో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారన్నారు.22న రాజేశ్వరి దేవి,23న శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి,24న అన్నపూర్ణాదేవి,25న గాయత్రీ దేవి,26న లలితాదేవి,27న శ్రీ సంతాన లక్ష్మీదేవి,28న శ్రీ భవాని దేవి,29న శ్రీ సరస్వతి దేవి,30న శ్రీ మహిషాసుర మర్దిని,1న గజలక్ష్మి దేవి,2న విజయలక్ష్మి దేవి అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం రెండో తేదీ అమ్మవారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ గ్రామోత్సవంలో జ్యోతుల ఉత్సవాలు,కోలాట కార్యక్రమం, చెక్కభజన,వివిధ రకాల వాయిద్యాలతో,దేవత మూర్తుల వేషధారణలు,కడవ బోనాలు, ప్రభవలు,గొడుగులు,విచిత్ర వేషధారణలతో రంగు రంగుల బాణసంచా పేలుస్తూ అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా అడబిడ్డ భవిష్యత్తు కోసం ప్రతి ఏడాది దసరా ఉత్సవాలలో భాగంగా చెన్నూరుకు చెందిన గుగ్గిళ్ళ చాణుక్య రూ. 50,000లు నగదు అందించడం జరుగుతుందన్నారు. ఏడాది లోపు వయసున్న ఆడబిడ్డలకు లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని లక్కీ డ్రాలో విజేత అయిన ఆడబిడ్డకు 50 వేల రూపాయలు పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు.ఈ లక్కీ డ్రాకు అర్హులైన ఆడబిడ్డల జనన నమోదు ధ్రువీకరణ పత్రంతో తల్లిదండ్రుల ఆధార్ కార్డు,చిరునామా మొబైల్ నెంబర్ తో వచ్చే నెల ఒకటో తేదీ లోపు దేవస్థానం నందు పేరు నమోదు చేసుకోవాలన్నారు.కావున మండల ప్రజలు పై కార్యక్రమంలో విడివిడిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి ప్రసాద్, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, వీర కుమార్, పాండురంగ,శేషా రాజు, రామాంజనేయులు,అల్లీ లోకేష్, సుబ్బారాయుడు (చిన్నా) తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ది పసలేని వాదన.. రాజీనామా చేయాలి

### ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రతిపక్ష హెూదా, ఎక్కువ సైపు మాట్లాడేందుకు మైక్ ఇస్తేనే అసెంబ్లీకి వస్తానన్న వైఎస్ జగన్ వాదనల్లో పసలేదని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. అసెంబ్లీ నియమాల ప్రకారం సభ్యుల సంఖ్య పదిశాతం ఉంటే ఆ పార్టీకి ప్రతిపక్ష హెూదా, ఫ్లోర్ లీడర్ కు ప్రతిపక్ష నాయకుని హెూదా ఇస్తారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని, అప్పటి ఫ్లోర్ లీడర్ జనార్ధన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించారన్న విషయాన్ని తులసిరెడ్డి గుర్తు చేశారు. వైకాపా అధినేత వైఎస్ జగన్ ప్రతిపక్ష నాయకుని హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా..లేకుంటే రానన‌డం మూర?త్వానికీ పరాకాష్ట అని ధ్వజమెత్తారు. అలాగే పులివెందుల అసెంబ్లీ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. చీని, అరటి, ఉల్లి, టమోటా పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. దీంతో రైతులు లబోదిబో అంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వేంపల్లె గ్రామ పంచాయతీ సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోందని, రోడ్డు విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, పారిశుధ్యం పడకేసిందని మండిపడ్డారు. గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించని కారణంగా పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారన్నారు. దీంతో వేంపల్లె పంచాయతీ ఎక్కడ చూసినా మురికి కూపంగా మారిందన్నారు. ప్రజలు రోగాన బారిన పడి అవస్థలు పడుతున్నారని, అలాగే వివిధ సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించాల్సింది పోయి, అసెంబ్లీకి పోకుండా పోవడం బాధ్యత రాహిత్యం కిందికి వస్తుందన్నారు. జగన్ అసెంబ్లీకి వెళ్లి సమస్యలపై మాట్లాడమా లేక రాజీనామా చేయడమా, ఈ రెండే మార్గాలు ఉన్నాయన్నారు. పులివెందుల నియోజకవర్గం ఓటర్ గా డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి అన్నారు.

## ఆలయాల్లో నాయీ బ్రహ్మణులను నియమించాలి

### – దేవదాయశాఖ సూపరింటెండెంట్‌కీ వినతిపత్రం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి అనుసంధానమైన ఆలయాల్లో నాయీ బ్రహ్మణులను నియమించేలా చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం తిరుపతిలోని దేవాదాయశాఖ సూపరింటెండెంట్ మల్లికార్జునరెడ్డికీ వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దేవస్థానానికి సంబంధించి దాదాపు రూ. 100 కోట్లు ఆస్తులు ఉన్నాయని, ప్రతి ఏటా రూ. కోటి వరకు ఆదాయం వస్తుందన్నారు. అయితే సాంకేతిక కారణాల వల్ల వీరిని తొలగించినట్లు గత ప్రభుత్వం చెప్పిందన్నారు. ఆలయాల్లో వివిధ పూజా కార్యక్రమాలకు భజంత్రీలు తప్పనిసరిగా ఉండాలని, నాయీ బ్రహ్మణులను విధుల్లోకి తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అలాగే దేవస్థానంలో అసంపూర్తిగా నిలిచిన పనులు పూర్తి చేయాలని సూపరింటెండెంట్ ని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, రవి, రాజారెడ్డి, గణేష్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాసన సభ్యులు రాందాస్ నాయక్

### కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ ధ్రువకుమార్ రెడ్డి కలయిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వైర నియోజకవర్గ శాసన సభ్యులు రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు ఇంచార్జి సింగం శివమోహన్ రెడ్డి లు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ధ్రుకుమార్ రెడ్డి వారితో పలు విషయాలను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే రైతులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, ఎస్ సి,ఎస్ టి,బి సి ,మైనారిటీ వాళ్ళు అంధరు సుఖ సంతోషలతో ఉంటారని ,రాహుల్ గాంధీని ప్రధానం చేయడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం అని రాందాస్ నాయక్ ధ్రువకుమార్ రెడ్డి, శివమోహన్ రెడ్డి కి వివరించారు.

## ఆకుపచ్చ ఆంధ్ర ప్రదేశ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమములో భాగముగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం "ఆకుపచ్చ ఆంధ్ర ప్రదేశ్" తేది:20.09.2025 న ఉదయం 09.30 గం.లకు పచ్చని ఆంధ్ర ప్రదేశ్ మరియు పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ గురించి అవగాహన కార్యక్రమము మరియు మొక్కలు నాటు కార్యక్రమము జిల్లా నీటి పారుదల యాజమాన్యము సంస్థ డి డబ్ల్యూ ఎం ఏ వారి కార్యాలయము, పార్నపల్లె రింగ్ రోడ్డు దగ్గర, రాజీవ్ కాలనీ, పులివెందుల నందు మునిసిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించబడునని పురపాలక కమిషనర్ రాముడు తెలియజేస్తూ, సదరు కార్యక్రమము నందు మునిసిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లు ,వార్డ్ సభ్యులు,కో–ఆప్షన్ మెంబర్లు, పుర ప్రముఖులు మరియు పుర ప్రజలు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది తెలిపారు.

## పర్యావరణ, ఆరోగ్య సంరక్షణకు మొక్కలు అవసరం

### ప్రిన్సిపాల్ నాగేంద్ర




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పర్యావరణ, ఆరోగ్య సంరక్షణకు మొక్కలు ఎంతో అవసరమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. శుక్రవారం స్వచ్ఛాంద్ర, స్వర్ణాంధ్రలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు సుబ్రమణ్యం, శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ ఇంటి ఆవరణం, సమీప ప్రాంతాల్లో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందన్నారు. టెర్రస్ గార్డెన్ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ అధికారి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్యం, ఆరోగ్య సమస్యలు నివారించేందుకు ప్రకృతి వ్యవసాయ విధానాలను అలవర్చుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సతీష్, అధ్యాపకులు మల్లేశ్వరమ్మ, నాగలక్ష్మిదేవి, తేజేంద్ర, వినోద్, ప్రసాద్ పాల్గొన్నారు.

## దువ్వూరు లో నిబంధనలు పాటించని నాలుగు ఆర్.ఎం.పి. క్లినిక్‌లు సీజ్

### డిప్యూటీ డిఎంహెచ్ వో డాక్టర్ మల్లేష్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు లో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నాలుగు ఆర్.ఎం.పి. క్లినిక్‌లను డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ వి. మల్లేష్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. శుక్రవారం డీఎంహెచ్వో డాక్టర్ మల్లేష్ ఈ ఆకస్మిక తనిఖీల్లో 4 క్లినిక్‌లలో పరిమితికి మించి వైద్యం రోగులకు చికిత్స అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో భాగంగా, అధికారులు క్లినిక్‌లలో వాడిన యాంటిబయాటిక్స్, సెలైన్ బాటిల్స్‌తో పాటు, వాడిన వైద్య సామాగ్రిని కనుగొన్నారు. ఇది ఆర్.ఎం.పి.లు తమ పరిమితులకు మించి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని స్పష్టం చేస్తోంది. సరైన అర్హతలు, అనుమతులు లేకుండా ఇలాంటి వైద్యం చేయడం రోగుల ఆరోగ్యానికి ప్రమాదకరం అని అన్నారు. ఎక్కడైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే ఆ క్లినిక్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. హెచ్.ఇ.ఓ. పి. రాజగోపాల్, సూపర్‌వైజర్లు ఎం. శివగంగ రాజు, డి. వెంకటేశ్వర్లు, మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## యూ స్పైడర్స్ కంపెనీకి జేఎన్టీయూ

### ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఎంపిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పులివెందులలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 41 మంది యూ స్పైడర్స్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో ఉద్యోగాలు సాధించారు. ఇందులో సి.ఎస్.ఈ విభాగం నుండి 21 మంది,ఈ.సీ.ఈ. విభాగం నుండి 12 మంది, సివిల్ విభాగం నుండి 5 మంది,ఈ.ఈ.ఈ.విభాగం నుండి 3 మంది విద్యార్థులు ఎంపికైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య డి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య కే. శేష మహేశ్వరమ్మ ,ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.రాధాకృష్ణ, వివిధ విభాగాధిపతులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ ను ప్రాథమిక దశ లోనే నివారించవచ్చును అధైర్య పడకూడదు

### తొట్టిగారిపల్లె వైద్యాధికారి జె. వినయ్ కుమార్



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకం కాదని వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే వైద్యం ద్వారా పూర్తిగా నివారించవచ్చని అధైర్య పడవలసిన అవసరం లేదని తొట్టిగారిపల్లె వైద్యాధికారి జె వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని కొంగలవీడులో శుక్రవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్ మహిళల ఆరోగ్యం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని తెలుగుదేశం నాయకులు శ్రీనివాసులు రెడ్డి, వైద్యాధికారి వినయ్ కుమార్ లు ప్రారంభించారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనారోగ్యాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే ఎన్ సి డి 3.0 4.0 సర్వేలు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఇందులో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ ,స్త్రీలలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ,నోటి క్యాన్సర్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ వల్ల భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం ఉందని, ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి ,సూపర్వైజర్ వెంకటమ్మ, వైద్య సిబ్బంది వీరి జనార్ధన్ రావు, ప్రభావతి, శుభలేఖ ,లక్ష్మీదేవి, వెంకటసుబ్బమ్మ, ఆశాలు, పాల్గొన్నారు.

## ఇప్పెంట లో "స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కింద ఇప్పెంట సచివాలయం 1 నందు వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. మహిళలలో రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ లాంటి ఆరోగ్య సమస్యలపై సమగ్ర స్క్రీనింగ్ మహిళల ఆరోగ్య సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పన, శిశుమరణాలు తగ్గించేందుకు వ్యాధినిరోధక టీకాల అవశ్యకతపై అవగాహన వంటి ముఖ్య లక్ష్యాలతో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ శిబిరంలో ఆరోగ్యశాఖ, ఆయుష్, అంగన్వాడీ, ఆరోగ్యశ్రీ, జిల్లా అంధత్వ నివారణ సంఘం, వైద్యులు మరియు ఆశా వర్కర్లు, ఐ సి డి యస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ సి ఎం ఎయిడెడ్ పోస్టుల అక్రమ నియామకాల పై చర్యలు తీసుకోవాలని వినతి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వ్యాప్తంగా ఆర్ సి ఎం ఎయిడెడ్ పోస్టుల నియామకాలలో అక్రమాలు జరిగాయని కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఈ నియామకాల పై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి,యువజన సంఘాల నాయకులు తెలిపారు.శుక్రవారం నాడు ఆర్ సి ఎం ఎయిడెడ్ పోస్టుల అక్రమాల పై డీఈవో కార్యాలయం లో త్రిసభ్య కమిటీ విచారణ జరిపిందని కమిటీకి ఆధారాలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, పి ఎస్ వై ఎఫ్ కన్వీనర్ కత్తి.ఓబులేసు, ట్రిప్స్ నాయకులు జయరాజ్,పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపల్లి.భాస్కర్ లు మాట్లాడుతూ ఆర్ సి ఎం డయాసిస్ యాజమాన్యం ఆక్రమణ మార్గంలో రోస్టర్ విధానాన్ని విస్మరించి డబ్బే ప్రధానంగా చూసుకొని విద్యా శాఖ అధికారులతో కుమ్మక్కై పోస్టులు భర్తీ చేశారు అన్నారు.పోస్టుల భర్తీలో కోట్ల రూపాయలు చేతులు మారాయని అన్నారు.జాన్సన్ చెట్టూరీ, సంబటూరు.రవిచంద్ర, సంబటూరు సురేష్ లు ప్రధాన సూత్రధారులు అన్నారు.ట్రెజరీ నీ సైతం మోసం చేసి జీతాలు పొందుతున్నారని అన్నారు.కుల ధృవీకరణ తప్పుడు చూపి ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు.మూతపడిన స్కూల్ పై ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు.

## కలెక్టర్ శ్రీధర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన షెల్కే నచికేత్ విశ్వనాథ్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కడప జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి మన్ననలు పొందాలని తెలిపారు.

## యూరియా అందుబాటులో ఉండేలా చూడండి

### దేశానికి రైతే వెన్నెముక.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా డిమాండ్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో రైతులు ఎరువులు అందక అనేక ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ చేయాలని రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని రైతాంగానికి ప్రత్యేక ప్రోత్సాహాన్ని ఇవ్వాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతులందరికీ యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వా పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా విజ్ఞప్తి చేశారు..

# స్కూలా ఇది... లేక జలసంద్రమా?

### అజాద్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల పరిస్థితి దయనీయంగా మారింది

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని చింతకొమ్మదిన్నె పంచాయతీ పరిధిలో ఉన్న ఆజాద్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వర్షాలతో జలసంద్రంగా మారిపోయింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్కూల్ ఆవరణ మొత్తం నీటితో నిండి, చిన్నారులు పాఠశాల లోపలికి వెళ్లే పరిస్థితి లేక అసాధారణ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "పాఠశాల వద్ద నీటి నిలిచిపోయే పరిస్థితి కొత్తది కాదు" అని స్థానిక తల్లిదండ్రులు వాపోతున్నారు. వర్షాకాలం ఎప్పుడొచ్చినా ఇలాగే నీరు చేరి, పిల్లలు జబ్బుల బారిన పడతారని, తరగతుల బదులు పాఠశాలలో నీటిలోనే కాలం గడపాల్సిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో నాడు- నేడు క్రింద ఎన్నో అభివృద్ధి కార్యాక్రమాలు చేపట్టినా, నిధులు కేటాయించినా ఎందుకు అభివృద్ధి చెయ్యలేదో అధికారులకు తెలియాలని చర్చించుకుంటున్నారు.

**బాత్‌రూమ్‌కి వెళ్లే వీలులేదు:**

పిల్లలు నీటి మధ్యలో నుండి బాత్‌రూమ్‌కి వెళ్లలేని దుస్థితిలో ఉన్నారు. వర్షపు నీరు పూర్తిగా పాఠశాల మైదానం మొత్తం కప్పేయడం వల్ల, పిల్లలు తడవకుండా తరగతి గదుల్లోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. కొంతమంది పిల్లలు నీటిలో పడి గాయపడ్డ ఘటనలు కూడా చోటు చేసుకున్నట్లు సమాచారం. ఎన్ని సార్లు అధికారులను కోరినా ఫలితం లేకుండా పోయింది" అని ఉపాధ్యాయులు వాపోతున్నారు. స్థానిక ప్రజలు, తల్లి దండ్రులు, పాఠశాల సిబ్బంది అందరూ కలసి మండల విద్యా అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను పలుమార్లు సంప్రదించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే మురుగు నీరు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని, పాఠశాల మైదానం అభివృద్ధికి నిధులు కేటాయించాలని, పిల్లలకు సురక్షితమైన విద్యావాతావరణం కల్పిం చాలని ప్రజలు కోరుతున్నారు.



## "తల తిరుగుడు" కు అత్యాధునిక వైద్య చికిత్సలు

### జయాదిత్య న్యూరోకేర్ లో అందుబాటులో వెర్టిగో ప్రొఫైల్ - ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డా.గణేష్ వల్లంపల్లి

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కళ్ళు,తల తిరుగుడు ఆరోగ్య సమస్యకు అత్యాధునిక వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు జయాదిత్య న్యూరో కేర్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వల్లంపల్లి గణేష్ తెలిపారు. శుక్రవారం జయాదిత్య న్యూరో కేర్ లో తల తిరుగుడు కారణాలు,లక్షణాలు, చికిత్స గురించి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుత రోజుల్లో చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య తల తిరుగడం అన్నారు.సహజంగా కొందరికి తల తిరిగి,వాంతి వచ్చినట్లుగా ఉందని అంటుంటారు.దీన్నే వైద్య పరిభాషలో వెర్టిగో అంటారు. వెర్టిగో అనేది తప్పుడు చలన భావన, తల తిరుగుతున్న భావన లేదా అసమతుల్యత భావన. బాధితులు దీనిని తరచుగా మైకం కమ్మడం, అసమతుల్యత, తలతిరగడం లేదా హిందీలో 'చక్కర్ ఆనా' అంటారు.ఇలాంటి వారు తమ తలను కదిలించినప్పుడు ఇది మరింత తీవ్రమవుతుంది. వెర్టిగో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు.ఈ సమస్యతో బాధపడే వారు ఒంటరిగా ఎక్కడికి వెళ్లలేక భయపడుతుంటారు. చూడటానికి ఇది చిన్న సమస్య..కానీ అనుభవించే వారి బాధ వర్ణనాతీతం.వెర్టిగో కు గల కారణాలు తెలుసుకుంటే చికిత్స చాలా సులువు అవుతుంది. వెర్టిగో కారణాలు - లక్షణాలు తల తిరుగుడు కు అనేక కారణాలు ఉన్నాయి.అందులో మానసిక ఒత్తిడి,తలకు గాయం, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం, పోషకాహార లోపం ఉన్నాయి.ఇవే కాకుండా చెవి లోపల ఇన్ఫెక్షన్, ఎక్కువ సేపు ఎండలో ఉండటం, పార్శ్వపు నొప్పి, రక్త ప్రసరణలో మార్పులు కారణం కావచ్చు.వెర్టిగో లో నిరపాయకరమైన పరోక్సిస్మల్




పొజిషనల్ వెర్టిగో,వెస్టిబ్యులర్ న్యూరిటిస్ లేదా లాబ్రింథైటిస్, మెనియర్స్ వ్యాధి, మైగ్రేన్-సంబంధిత వెర్టిగో లు ఉన్నాయి.లక్షణాలను పరిశీలిస్తే స్పిన్నింగ్ సెన్సేషన్, వికారం లేదా వాంతులు, సమతుల్యత సమస్యలు, చెమటలు పట్టడం, సాధారణ కంటి కదలికలు లాంటివి గమనించవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా 5 శాతం మంది, భారత్ లో 6 కోట్ల మంది క్రానిక్ వెర్టిగో తో సతమతమవుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. " జయాదిత్య న్యూరోకేర్"లో తమ మార్గదర్శకత్వంలో భారతదేశపు అతిపెద్ద వెర్టిగో, డిజ్జినెస్ క్లినిక్ నెట్‌వర్క్ అయిన " న్యూరో ఈక్విలిబ్రియం" తో కలిసి పనిచేస్తున్నాం. తద్వారా రోగులకు మా కొత్త సేవ " వెర్టిగో ప్రొఫైల్" ను అందిస్తున్నాం.కేవలం మెట్రో నగరాలకే పరితమైన చికిత్సలు కడప లో అందుబాటులో ఉన్నాయి. ఈ సమస్యతో బాధపడుతున్న వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు,వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు డాక్టర్ వల్లంపల్లి గణేష్ వివరించారు.వివరాలకు 7995325152 అనే సెల్ నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు

## కుల గణన చేశాక స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

### జనాభా ప్రాతిపదికన బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలి, వైస్సార్సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నెట్లపల్లి శివరామ్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని వైస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నేట్లపల్లి శివరామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో బీసీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు బీసీలపట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేపట్టిన తర్వాత బీసీల జనాభా ప్రాతిపదికన యాభై శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని అలాగే నాడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన కులగణన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముప్పైనాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారని అయితే అది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉన్నందున రాష్ట్రంలో బీసీలు 60 శాతం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పెంపుబిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి ఎన్డీఏలో ప్రధాన భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నాయుడు పార్లమెంటులో బిల్లు ఆమోదింప చేసి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్డ్ లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి బీసీల జనాభా ప్రాతిపదికన నలబై రెండు శాతం రిజర్వేషన్లు కేటాయించి స్థానిక ఎన్నికలకు




సమాయత్తం అవుతుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆదిశగా అడుగులు వేయలేదని ఎన్నికల నాటికి న్యాయ పరమైన సమస్యలు ఉన్నాయని చెప్పి బీసీలకు వెన్నుపోటు పొడిస్తే మాత్రం రాష్ట్రంలోని బీసీలు మిమ్మల్ని శాస్వితంగా రాజకీయ సమాధి చేస్తారని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజు,రాష్ట్ర కార్యదర్శి కొప్పుల శివ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు సుంకేశుల బాదుల్లా,రజక సంఘం నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వైసిపి నిరసనలు

**– పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని చేరువు చేయడమే లక్ష్యంగా 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన జగన్మోహన్ రెడ్డి – పేద ప్రజలకు వైద్య మరియు విద్య సంక్షేమ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది – పి పి పి ల పేరుతో పెట్టుబడుదారులకు దోచేందుకే చంద్రబాబు ప్రయత్నం – కదం తొక్కిన వైకాపా యువత విద్యార్థి విభాగాలు**




**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మెడికల్ కళాశాలలో శుక్రవారం కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ పై వైసీపీ అన్ని విభాగాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజాక్షేత్రంలో నిరసిస్తూ పేద ప్రజలకు విద్యా మరియు వైద్య సంక్షేమాన్ని అందించే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీల ఆలోచనలను తీసుకువచ్చి ఆచరణలో పెట్టడం జరిగిందని, పేద ప్రజలకు సంక్షేమాన్ని అందించేందుకు జగన్మోహన్ రెడ్డి తాపత్రయపడితే, పి పి పి ల పేరుతో పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకు చంద్రబాబు ఆరాటపడుతున్నారని పేర్కొంటూ పులివెందుల మెడికల్ కళాశాల ప్రాంగణంలో కడప జిల్లా యువజన, విద్యార్థి ,సోషల్ మీడియా, వాలంటీర్ విభాగాలు, మరియు అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో కదం తొక్కారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలకు 8500 కోట్ల రూపాయలు కేటాయించి ఇప్పటికే ఐదు కాలేజీలు పూర్తయి పూర్తిస్థాయిలో పేద ప్రజలకు సేవలు అందిస్తుండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఒక్క ఇటుక కూడా పేర్చకుండా పబ్బం గడుపుతూ చేసేది ఏమీ లేక జగనన్న కట్టించిన మెడికల్ కాలేజీలు అన్ని ప్రైవేటీకరణ చేస్తూ వైద్య విద్యార్థులకు పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర ప్రజలు, పేద వైద్య విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను సమీక్షించి ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కళాశాలల నిర్వహణ పర్యవేక్షణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మరిన్ని పోరాటాలతో ప్రభుత్వ పద్ధతులను నిరసిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, అంబకపల్లి నారాయణస్వామి, హఫీజ్, పార్నపల్లి కిషోర్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గం మైనార్టీ విభాగం అధ్యక్షుడు ముల్లా బషీర్,మైనార్టీ నాయకులు నూరుల్లా, చెన్నకేశవులు, శ్రీరామ సుబ్బయ్య, రమేష్, సోపాల వీర, ఐటిఐ ఆంజనేయులు, విద్యార్థి విభాగం నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, ఓ రసూల్,సంపత్,డిసీ ఆదిత్య రెడ్డి రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి, షేక్ ఉమెర్ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి, వివేక్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు, దేవి రెడ్డి ఆదిత్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, సాయి దత్త విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు, మరియు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా నలుమూలల నుంచి విద్యార్థినీ ,విద్యార్థులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులచే స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని లయోల డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థులచే స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ. విద్యార్థులకు భారత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలైన ప్రకృతి వనరుల సద్వినియోగం, పరిసరాల పరిశుభ్రత, నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన కల్పించి వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డి రాముడు , లయోల కళాశాల ప్రిన్సిపల్ యల్.జోజి రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ సి హెచ్ వన ,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కల్యాణి మరియు వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## శనివారం లోక కళ్యాణ మేళా-పియం స్వానిది 2. 0 ప్రారంభం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని మెప్మా కార్యాలయం వద్ద బి ఎస్ ఎన్ ఎల్ కార్యాలయం వద్ద ఈనెల 20వ తేదీ శనివారం లోక కళ్యాణమేల పిఎం స్వానీ ది 2. 0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సి ఎం ఎం మెప్మా నాగలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి పీఎం స్వామి ది కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నారని, వీధి విక్రయదారులు, చిన్న వ్యాపారస్తుల కోసం ఈ కార్యక్రమా ఏర్పాటు చేసేవారని గతంలో మొదటిసారి పదివేల రూపాయలు, రెండవసారి 20వేల రూపాయలు మూడవసారి 50వేల రూపాయలు లోన్ సౌకర్యాన్ని కల్పించే వారన్నారు . అయితే ప్రస్తుతం దీనిని పీఎం స్వానీ ది 2. 0 గా మార్చి మొదటిసారి లోన్ 15, 000 రెండవసారి 25, 000 మూడవసారి 50వేల రూపాయలు వీధి విక్రయదారులకు, చిరు వ్యాపారులకు అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అధిక వడ్డీల భారం నుంచి చిరు వ్యాపారులను కాపాడుకునేందుకు కోసమే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింద న్నారు లోన్ కావలసినవారు ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటోలు తీసుకొని వస్తే లోక కళ్యాణ మేళాలో వారికి లోన్ సౌకర్యాన్ని కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు అలాగే చిరు వ్యాపారుల కోసం పేటీఎం స్కానర్ సౌకర్యాన్ని కూడా అందజేస్తామన్నారు.

# నీట మునిగిన విద్యుత్ కార్యాలయాన్ని పరిశీలించిన - ఎస్ఈ రమణ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** బుధవారం పట్టణంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన విద్యుత్ కార్యాలయాలను, ట్రాన్స్ ఫార్మర్ల ను శుక్రవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ఈ రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి గురైన విద్యుత్ కార్యాలయాలను ట్రాన్స్ ఫార్మర్ ల ప్రాంతాలను స్వయంగా సందర్శించారు. నీటి ముంపు లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమై తాత్కాలిక కార్యాలయంలోకి మారాలని సూచనలు ఇచ్చారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలకు తెగిపోయిన విద్యుత్ లైన్ లకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే సంబంధిత సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు నిరంతరం విద్యుత్ సేవలు అందించేందుకు ఏపీ ఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి కిరణ్ కుమార్, ఏఈలు చంద్ర, హరి, జిలాని ,సుమంత్ ,రామకృష్ణ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**–సీఐ విశ్వనాథరెడ్డి**




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు మత్తు పదార్థాలు చెడ అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ విశ్వనాథరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంచి చెడు లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిషేధిత డ్ర గ్స్ ఇతర మత్తు పదార్థాలు వాడటం వల్ల శారీరక మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడు చేస్తుందన్నారు. విద్యార్థులకు యూటీజింగ్ యాంటీ ర్యాగింగ్ సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి సిగరెట్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు బారిన పడకుండా ఉంటారని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగ మురళి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శివరామ్, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, ప్రతాప్, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం వైఫల్యం

**– జేఏసీ నాయకులు – ఆర్టీపీపీ లో జేఏసీ నిరాహార దీక్ష**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** విద్యుత్ ఉద్యోగుల కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని జేఏసీ చైర్మన్ కృష్ణయ్య కన్వీనర్ రాఘవరెడ్డి కో చైర్మన్ శేషారెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం డాక్టర్ ఎం.వి.ఆర్ ఆర్టీపీపీ లో కొనసాగిన ఐదవ రోజు నిరసన కార్యక్రమం లో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 25 సార్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 15 నెలల్లో 15 సార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న డిఏలు వెంటనే విడుదల చేయాలని కాంట్రాక్టు కార్మికులకు బకాయిలు చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు అపరిమిత వైద్యం అందించి వెంటనే హెల్త్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులు ఇంకా ఉపాధి కోసం కాగితాలు పట్టుకొని చెప్పులు అరిగేదాకా తిరుగుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈనెల 15 వ తేదీ నుంచి 22 వరకు దశలవారీగా ఆందోళనలు చేపడుతున్నామని అందులో భాగంగానే 19న నిరాహార దీక్ష ప్రారంభించామని తెలిపారు. 22న భారీ ర్యాలీ నిర్వహిస్తామని అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే 23 సంఘాలు, కాంట్రాక్టు సంఘాలను సమన్వయపరచుకొని సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ జేఏసీ చైర్మన్ మహేష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలరావు, వైస్ చైర్మన్ రామలింగారెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీశ్వర్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల కాశి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేత సిద్దయ్యతో పాటు జేఏసీలో ఉన్న యూనియన్లు సంఘాల ప్రతినిధులు దీక్షలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు రహదారి భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు కడప ట్రాఫిక్ సీఐ డి.కె.జావీద్ ఆధ్వర్యంలో నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద ఉన్న మునిసిపల్ హైస్కూల్ (మెయిన్) లో రహదారి భద్రత..ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ జావీద్ మాట్లాడుతూ..స్కూళ్లకు దసరా సెలవుల నేపథ్యంలో ఇంటి లోని ద్విచక్ర వాహనాలు నడిపే ప్రయత్నం చేయకూడదని వారికి సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ సి.ఐ జావీద్ పలు సూచనలు చేశారు, రహదారి దాటేటప్పుడు ఇరువైపులా చూస్తూ ముందుకు నడవాలి అన్నారు, రోడ్డు దాటడానికి జీబ్రా క్రాసింగ్ (నల్ల, తెలుపు గీతలు) ఉన్న చోట మాత్రమే దాటాలి. అది పాదాచారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సురక్షిత మార్గం తెలిపారు, రోడ్డు పైన ఉండే ట్రాఫిక్ లైట్లను గమనించాలి. కదులుతున్న వాహనం నుండి బయటికి చేతులు పెట్టడం, కిటికీల నుండి బయటికి చూడటం వంటివి చేయకూడదు అన్నారు, రోడ్డుపై ఆడుకోవడం అడ్డదిట్టాలుగా పరిగెత్తడం లాంటివి చేయకూడదన్నారు,జీవితం విలువైనది.



ఒక్క క్షణపు నిర్లక్ష్యం, జీవితాంతం బాధను మిగల్చవచ్చు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగస్వాములవ్వాలని ట్రాఫిక్ సి.ఐ జావీద్ కోరారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుధాకర్, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జానపద కళలు అంతరించిపోకుండా ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో జానపద చెక్కభజన కళలు అంతరించిపోకుండా ప్రభుత్వం చేయూత ఇవ్వాలని జానపద కళల విభాగ కన్వీనర్ కందుల రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన పోరు మామిళ్ల మండలంలోని జానపద కళాకారులతో కలిసి ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో అన్ని గ్రామాలలో జానపద కళాకారుల తీర్చి దిద్దుటకు సహాయ సహకారాలు అవసరమని తెలియజేశారు.తద్వారా గ్రామాలలో ఉన్న దేవాలయాల వద్ద సాంప్రదాయ పద్ధతిని మెరుగుపరిచేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.అలాగే 50సం. నిండిన కళాకారులకు పెన్షన్ ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చిత్తారీ యల్లయ్య, కోశాధికారి డీజే గురయ్య, సహాయ కోశాధికారి సుధాకర్, ఉపాధ్యక్షులు కీబోర్డ్ రమణయ్య, కలసపాడు మండలం కార్యదర్శి ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## ప్రజాధనం దుర్వినియోగంపై లోకాయుక్తకు ఫిర్యాదు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులో అధికారుల నిర్లక్ష్యం వల్ల పెద్ద మొత్తంలో ప్రజాధనం దుర్వినియోగం అయిందని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్టు మైదుకూరుకు చెందిన బీపీ ప్రతాప్ రెడ్డి తెలిపారు. మైదుకూరులో రూ. కోటి వ్యయంతో నిర్మించిన పశుదాణాకర్మాగారం ట్రైల్ రన్ తోనే మూతపడిందని తెలిపారు. పీఎంఎఫ్ తో పాటు పశుదాణా కర్మగారం కూడా లిక్విడేషన్ లోకి వెళ్లిందని పేర్కొన్నారు. కర్మాగారం భూమిని ప్రభుత్వానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని లోకాయుక్తను కోరినట్టు ప్రతాపరెడ్డి తెలిపారు. మైదుకూరులో పట్టణ, గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం కింద మహిళా డెయిరీని ఏర్పాటు చేశారని, అయితే డెయిరీ సామాగ్రిని వినియోగించకుండానే మూసివేశారని పేర్కొన్నారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని లోకయుక్తను కోరినట్టు తెలిపారు. అదేవిధంగా మైదుకూరు పశువుల సంతను స్థానిక బద్వేల్ రోడ్డులోని గగ్గితిప్ప వద్ద రూ. కోటి వ్యయంతో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని అక్కడ నుంచి స్థానిక నంద్యాల రోడ్డులోని మార్కెట్ కమిటీ ఆవరణంలోకి తరలించారని వివరించారు. దీనివల్ల ప్రజాధనం వృథా అయిందని లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్టు వివరించారు. స్థానిక కేసీ కాలువ సమీపంలో 2004లో వ్యవసాయ శాఖ మండల ఏవో కార్యాలయాన్ని నిర్మించిందని, దానిని ఉపయోగించకపోవడంతో నిరుపయోగంగా మారి ప్రజాధనం వృథా అయిందని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్తకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నట్టు వివరించారు.

## యూరియా కావాలంటే పట్టాదారు పాస్ బుక్, ఆధార్ వెంట తెచ్చుకోవాలి

### వ్యవసాయ అధికారి దేవి పద్మలత

**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలానికి చెందిన రైతులు యూరియా కావాలంటే మీకు సంబంధించిన పట్టాదారు పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు రైతు భరోసా కేంద్రానికి గాని, ప్రైవేట్ దుకాణంకు గాని తప్పక తీసుకెళ్లాలని మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత తెలిపారు. చాపాడు మండలానికి సరిపడా యూరియా సరఫరా జరుగుతుందని. కానీ రైతులందరికీ యూరియా సమానంగా అందడం లేదని ఆందోళన చెందుతరుణంలో. ప్రతి రైతుకి అవసరం మేరకు యూరియా అందాలనే సదుద్దేశంతో ఇప్పటి నుంచి రైతు సేవా కేంద్రంలో కానీ లేదా బయట ప్రైవేట్ డీలర్ వద్ద కానీ కొనుగోలు చేసే సమయంలో కచ్చితంగా పట్టాదారు పాస్ పుస్తకము మరియు ఆధార్ కార్డు వెంట తీసుకొని రావాలని. రైతు సేవ కేంద్ర సిబ్బంది కానీ ప్రైవేట్ డీలర్ కానీ ఖచ్చితంగా భూమి పాసు పుస్తకం వెనకాల 1)తేదీ 2) తీసుకున్న యూరియా బస్తాలు మరియు 3) సీల్ తప్పకుండా వేస్తారని తెలిపారు. ఒకవేళ కౌలు రైతు అయితే కౌలు గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని చూచించారు. కవులు చేస్తూ గుర్తింపు కార్డు లేని రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బంది దగ్గర ఒక సర్టిఫికెట్లో మీరు కౌలు చేస్తున్న వివరాలను నమోదు చేయించుకొని ఆ పేపర్ మీదనే మీరు తీసుకునే యూరియా బస్తాలకు సంతకం చేస్తారన్నారు. దీనిని గమనించి దయచేసి ప్రతి రైతుకు యూరియా అందడానికి సహకరించాలని కోరారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి ని కలిసిన నూతన పట్టణ టిడిపి అధ్యక్షుడిగా చల్లా రాజగోపాల్ యాదవ్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కృషితో ప్రొద్దుటూరు పట్టణ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం మెడికల్ ఆఫీసర్ ప్రియాంక



**కమలాపురం మేజర్‌న్యూస్ :** గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు ఆరోగ్యమే మహాభాగ్యముగా రాష్ట్ర ప్రభుత్వం పోషణ మాసం నిర్వహిస్తుందని నగర పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం స్థానిక 3 వార్డు సచివాలయంలో ఆ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భవతులకు శ్రీమంతాలు బాలింతలకు పౌష్టికాహారం అందించడం, చిన్నారులకు అన్నప్రాసనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 16 వరకు అంగన్వాడి కేంద్రాల పరిధిలో 8వ శాస్త్రీయ పోషణ మాసం నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించేందుకే పోషణ మాసం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారాన్ని లబ్దదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు గర్భం దాల్చిన తర్వాత క్రమం తప్పకుండా వైద్య సేవలు పొందాలని ఆమె సూచించారు. అనంతరం గర్భవతులు బాలింతలు చిన్నారులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం

### సీజన్ వ్యాధులు ప్రభావతం అవుతాయని ప్రజలకు ఆందోళన



**పులివెందుల మేజర్‌న్యూస్ :** గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడపడితే అక్కడ మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. మండల పరిధిలోని అగడూరు గ్రామంలో మురుగు కాలువలో మట్టి చెత్త పూడుకపోయి ఇళ్లల్లోని నీరు రోడ్లపై నిలిచి నీటిగుంతల ను తలపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధి కారులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వంటివి వ్యాపిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నార్ను అలాగే పలుగ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. కోన్ని గ్రామాల్లో అయితే రోడ్డు నడిమధ్యలో మురికిగుంత తలపిస్తున్నాలయని ప్రజలు ఆరోపి స్తున్నారు.అలాగే మురుగుకాలువలు నిండిపోవడంతో ఇళ్లల్లోని నీరు అక్కడకు వచ్చిచేరి మురికి కూపంగా మారి దోమలకు ఆవాసకేంద్రంగా మారాయి. ఇళ్లల్లోని వర్షపునీరు కూడా చేరడంతో దుర్వాసన వెదజల్లుతోంది. పలుమార్లు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటికీ సమస్యను పరిష్కరించలేదు. గత ఏడాది వర్షాకాల సీజన్‌లో పలువురు సీజనల్ వ్యాధుల బారిపడ్డార్ను పారిశుధ్య పనులు చేపట్టడంలో అధికారులు కూడా విఫలమయ్యారని మండలంలోని ప్రజలు ఆరోపిస్తున్నార్ను.

## తడి,పొడి చెత్త సేకరణను పరిశీలించిన డిడిఓ




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని రామనపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న తడి చెత్త,పొడి చెత్త సేకరణ,చెత్త నుండి సంపద కేంద్రంను డివిజనల్ అభివృద్ధి అధికారి మైథిలి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హరిత రాయబారులకు తడి చెత్త,పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలని సూచించారు.వర్మీ కంపోస్టు తయారీని పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు అందించారు.ఈ పరిశీలనలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు,పంచాయతీ కార్యదర్శి గురువేశ్వరరావు పాల్గొన్నారు.

## పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలి




**కడప టౌన్ మేజర్‌న్యూస్ :** జిల్లాస్థాయిలో ఉన్న సీడీపీఓ లకు ,సూపర్వైజర్ లకు కమ్యూనిటీ-బేస్డ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ అక్యూట్ మాల్‌న్యూట్రిషన్ పైన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం టాటా ట్రస్ట్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగినది.కమ్యూనిటీ ఆధారిత తీవ్ర పోషకాహార లోప నిర్వహణ కార్యక్రమం సి.ఎం.ఎ.ఎం టాటా వారి విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో సిఎంఎఎం గురించి 2 రోజుల ట్రైనింగ్ లో భాగంగా శుక్రవారం బద్వేల్, చాపాడు,జమ్మలమడుగు, కడప, కమలాపురం, ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ల లోని సీడీపిఓ లు, సూపర్వైజర్ లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. 0 - 5 సం.ల పిల్లల్లో పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి పెరుగుదలను అంచనా వేసి,పోషకాహార ఆరోగ్య చికిత్స అందించి వారిని సాధారణ స్థాయికి తీసుకురావాలి. అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రోగ్రామ్ లో భాగంగా పది కీలక అంశాల ద్వారా నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ పీడీ పి.రమాదేవి,టాటా ట్రస్ట్ డాక్టర్ వీరభద్రుడు,అమరావతి,వరలక్ష్మి, సిడిపిఓ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానంలి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఎగువరామపురం ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ మెర్సీ మాలిని మరియు గంగాయపల్లె హెడ్మాస్టర్ వీరారెడ్డిని శుక్రవారం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తులసమ్మ వైస్ చైర్మన్ నాగ శేషు మరియు ఉపాధ్యాయులు బాల ఓబయ్య రవి సురేష్ బాబు రాముడు నాయక్ మణిమాల మాధవి వెంకట దేవి అపర్ణ సునీత రమణయ్య తదితరులుసన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మస్తాన్ విద్యాసాగర్ మాట్లాడుతూ అవార్డు మెర్సీ మాలినిఒక మంచి ఉపాధ్యాయురాలనిగానే కాకుండా,ఒక మంచి సేవా దృక్పథం గల మనిషిని ఆమెను కొనియాడారు కూడా కలసపాడు మండలంలో మంచి పేరున్న వ్యక్తి అని అన్నారు.అటువంటి ఒక మంచి ఉపాధ్యాయురాలికి అవార్డు వచ్చినందుకు మండలంలోని ఉపాధ్యాయులందరూ సంతోషిస్తున్నారన్నారు. ఆమె గతంలోపనిచేసిన పాఠశాలలో మంచి ఉపాధ్యాయురాలుగా పేరొందారన్నారు. తదనంతరం మెర్సి మాలినికి శాలువ, పూలమాల,బహుమతులతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్ వలి,క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి. రమణయ్య చుట్టుపక్కల పాఠశాలల ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు

# 22 నుంచి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి నవరాత్రుల ప్రారంభం

## అధ్యక్షుడు దేవతి సురేంద్ర



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు నవరాత్రుల సందర్భంగా శుక్రవారం వేదమంత్రాల సాక్షిగా ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో పూజారి కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పుస్తక ఆవిష్కరణ నిర్వహించారు. దేవీ నవరాత్రుల పుస్తక ఆవిష్కరణ సందర్భంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు దేవతిసురేంద్ర మాట్లాడుతూ స్వామివారి నవరాత్రి ఉత్సవాలను నేను ఎలా 22వ తేదీ నుంచి రెండవ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించింది పట్టణ ప్రజలు అదేవిధంగా కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా స్వామివారిని దర్శించుకుని భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శించుకునేందుకు కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు ప్రత్యేక శ్రద్ధ ని స్వామివారి అలంకారాలు దర్శించుకునేందుకు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం స్వామి వాళ్ళు దర్శించుకున్న భక్తులకు పురోహితుల ఆశీర్వాచనాలతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఆంజనేయులు తిరువీధి లక్ష్మణరావు మదనపల్లి సత్యం తదితరుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు కెఎస్ఆర్ఎం కాలేజీలో పూర్వ విద్యార్థుల సమావేశం

## 40 సంవత్సరాల తర్వాత విద్యార్థుల అపూర్వ కలయిక




**కడప ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగర శివారులోని కెఎస్ ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించనున్నట్లు రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సీవీ. కృష్ణారెడ్డి, ఇన్ఫర్మేషన్ ఏఎన్‌డి పబ్లిక్ రిలేషన్ డిపార్ట్మెంట్ విశాఖపట్నం, కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ 1985–89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఒక ప్రకటనలో తెలిపారు. అల్యూమ్ని మీట్ పేరుతో 1985–89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కళాశాలలో ఈ నెల 20న శనివారం సమావేశం కానున్నారు. వీరంతా కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం సదరు పూర్వ విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో వివిధ హోదాల్లో స్థిరపడ్డారు. గత 40 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థుల అపూర్వ కలయికకు కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల వేదిక కావడం విశేషం. పూర్వ విద్యార్థులు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులకు సన్మానం చేయనున్నారు. పూర్వ విద్యార్థుల గత అనుభవాలను, జ్ఞాపకాలను పంచుకోనున్నారు. అలాగే ప్రస్తుతం వారు ఉంటున్న జీవన పరిస్థితి, ఉద్యోగం, కుటుంబ నేపథ్యం గురించి ఒకరికొకరు ఆనందంగా పంచుకోనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కేఓఆర్ ఆడిటోరియం, కేఎస్ఆర్ఎం సిఈ క్యాంపస్‌లో సిద్ధం చేశారు.

# గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారానికే గ్రామ సందర్శన

## తహసీల్దార్ రమకుమారి



**చాపాడు మేజర్‌న్యూస్ :** గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించడానికే గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ రమకుమారి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సోమాపురం గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారానికే గ్రామాల్లో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి తక్షణమే పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో గ్రామంలో ఉన్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. అలాగే గ్రీన్ ఫీల్డ్ హైవే కు భూములు కోల్పోయి డబ్బులు పడని రైతులు ఉంటే తక్షిణమే వారి యొక్క రికార్డులను విలేజ్ రెవెన్యూ అధికారికి ఇస్తే పరిశీలించి తక్షణమే వారి డబ్బులు చెల్లించే విధంగా చూస్తామన్నారు. పిజిఆర్ఎస్ స్పందన ద్వారా వచ్చిన అర్జీలను పరిశీలించి అక్కడే పరిష్కరించారు. గ్రామంలో కొందరు రైతులు లేవనేత్తిన సమస్యలకు తహసీల్దార్ స్పందిస్తూ కొన్ని సమస్యలు అధికారుల పరిధిలో పరిష్కరించే విధంగా లేవని అవి గ్రామాలల్లో ఉండే రైతులే కూర్చొని పరిష్కరించుకుంటే అది మీకు, అధికారులకు సంతోషకరమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవిశంకర్ రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నారాయణస్వామి, మండల సర్వే నాగభూషణం రెడ్డి మరియు విలేజ్ రెవెన్యూ అధికారి పసల సుబ్బన్న పాల్గొన్నారు.

# చెత్త సేకరించే వాహనాలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లాలి

## మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లో చెత్త సేకరణ చేసే వాహనాలు ప్రతిరోజు వారి పరిధిలోని ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేయాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం నగర పరిశీలనలో భాగంగా 9వ డివిజన్ 10 డివిజన్‌లను పరిశీలించారు, ఆయా ప్రాంతాలలో డ్రైనేజ్ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సంబంధిత శానిటరీ అధికారుల కు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయినవారిపల్లె పరిధిలో శానిటేషన్ పై ఫిర్యాదులు వచ్చాయని ఆ సమస్యను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు, గౌస్ నగర్‌లో ఉన్న స్మశాన వాటికలో కంపచెట్లు ఏపుగా పెరగడంతో వాటిని తొలగించడం జరిగిందన్నారు, నగరపాలక సంస్థ పరిధిలోని గోశాలను పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్‌లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీరు పారిశుద్ధ్యం ప్రధాన లక్ష్యం

## డివిజనల్ అభివృద్ధి అధికారి సమీక్ష

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ప్రస్తుతం కురిసిన వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు గ్రామస్థాయి అధికారులకు సూచించారు శుక్రవారం మండల పరిషత్తు సభ భవనంలో తాగునీరు పారిశుధ్యం సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డివిజనల్ అధికారి మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా ఎక్కడ గాని పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఆ పనులు వేగవంతం చేయాలన్నారు కురిసిన వర్షాలకు గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా రోడ్లపై మరుగు నీరు కాలువల్లో పూడికతీత చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు సంక్షేమ పథకాల్లో భాగంగా గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులను



గుర్తించి వాహన మిత్రకుదరఖాస్తులు చేయించాలన్నారు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేయించాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో షాకిర్ అలీ ఖాన్ గ్రామపంచాయతి కార్యదర్శులు సచివాలయం వెల్ఫేర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# ఇస్కాన్ ఆధ్వర్యంలో 24 నుండి అక్టోబర్ 2 వరకు దసరా కల్చరల్ క్యాంప్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో గోపాల్ ఇస్కాన్ వారి సారధ్యంలో దసరా కల్చరల్ క్యాంప్ సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తు న్నామని ఇస్కాన్ ప్రతినిధులు శబరీష్, రామ్మోహన్ తెలిపారు. ఈ విషయమై శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని ఇస్కాన్ కార్యాలయంలో జరిగే ఈ క్యాంప్ విద్యార్థినీ విద్యార్థులను మొబైల్ కు బానిస కాకుండా, వారిలో భక్తి భావం, సంస్కారం పెంపొందించి, జీవితంలో వారి సమస్యలు అధిగమించేలా దసరా సెలవుల్లో భగవద్గీత శిక్షణా తరగతులు, నీతి కథలు, నృత్యం, గేమ్స్ నిర్వహిస్తామని వివరించారు. 1-5 వ తరగతి విద్యార్థులకు, 6- 10వ తరగతి విద్యార్థులకు వేర్వేరు బ్యాచ్‌లలో నిర్వహించే ఈ శిక్షణ తరగతులలో చేరాలంటే 22వ తేదీ లోపు 500 రూపాయల ప్రవేశ రుసుము చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 2 న నిర్వహించే పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిబ్యాచ్ నుండి ప్రథమ బహుమతి రూ.5000, ద్వితీయ బహుమతి రూ.3000, తృతీయ బహుమతి రూ.1000లు, 10 ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని వివరించారు. మరిన్ని వివరాలకు 8520027510, 6303474393 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 22వతేదీ నుండి అక్టోబర్ 3వతేదీ వరకు జరిగే దేవీ శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికలను గురువారం ఆర్యవైశ్య సభ పాలక వర్గం సభ్యులు మైదుకూరు పట్టణం నంద్యాల రోడ్డులో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పాలక వర్గం అధ్యక్షులు చెన్నకేశవ ప్రసాద్ మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా తొలి రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో ఉదయం 4గంటల 30నిమిషాలకు సుప్రభాతః సేవతో ప్రారంభం అవుతుందన్నారు. అలాగే ఈ సంవత్సరం చండిహోమం ప్రారంభించామన్నారు. ఈ పాలక వర్గం ఏర్పడి 29సంవత్సరాల తర్వాత కొత్త కమిటీలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుటకు ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు సహకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రతిరోజూ కోలాటం, చెక్కభజన, చండిహోమం లాంటి సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రతి రోజు జరిగే చండిహోమంలో 2జతల ను కూర్చోబెట్టడం జరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం ఇద్దరు మహిళ లకు వడి బియ్యం, ఇద్దరు పురుషులకు పంచ సంప్రదాయం ప్రకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలోలా కాకుండా ఈ సంవత్సరం ప్రారం భించమన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు పబ్బతి గోపాల్, ఉపా ధ్యక్షులు దొంతు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి కోటా అశోక్ కుమార్, ఉప కార్యదర్శి పుట్టా శివ, కొశాధికారి దరిశా శ్రీనివాసులు, ఉప కార్యదర్శి సంధిపూటి సతీష్ కుమార్ తదితర పాలక వర్గ సభ్యులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికలలో ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీ టీవిఎస్ బ్రేక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు గ్రాడ్యుయేట్ ట్రైన్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఫైనల్ ఇయర్ ఈసీఈ అండ్ ఈఈఈ వారికి నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఈఈఈ నందు 15, ఈసిఈ నందు 13 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి మూడు లక్షల వేతనం ఇవ్వబడుతుందని టిపిఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ మహిళా డిగ్రీ కళాశాల క్విజ్ పోటీ




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ మహిళా డిగ్రీ కళాశాల(కోటిరెడ్డి కళాశాల) కడపలో బోటనీ ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్ధులకు క్విజ్ పోటీని నిర్వహించడం జరిగింది వారిలో విజేతలు అయిన విద్యార్ధులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేముల సలీం బాషా మాట్లాడుతూ మన కళాశాలలో చదువుతోపాటు అన్ని కార్యక్రమాలలో విద్యార్థులను తర్ఫీది ఇవ్వడంలో బోటనీ డిపార్ట్మెంట్ ముందు ఉంటుందని తెలిపారు. అనంతరం డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా డిపార్ట్మెంట్లో కరికులర్ యాక్టివిటీ తో పాటు అన్ని రకాల కోకరికులర్ ఎక్స్ట్రా కరీకులర్ కార్యక్రమాలను అన్నింటిని జరుపుతూ విద్యార్థినులను ముందుచూపుతో వారి భవిష్యత్తుకు సంబంధించి పిల్లలకు నైపుణ్యాలను అందిస్తున్నామని తెలియజేశారు.

# దోమల నియంత్రణకు నీటిలో గంబూసియా చేపలు విడుదల

### సబ్ యూనిట్ అధికారి : సిద్ధయ్య



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం పరిధిలోని అంకాలమ్మ గూడూరు చెరువులో మరియు బలపనూరు గ్రామము లోని చెరువులో దోమల నియంత్రణ కొరకు దోమ లార్వాను ఆహారంగా తీసుకునే గంబూసియా చేప పిల్లలను విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి:సిద్ధయ్య మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి: శ్రీమతి మనోరమ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని, వర్షాకాలం సీజన్ లో సహజంగానే దోమలు విజృంభిస్తుంటాయని, ఈ సీజన్ లో దోమల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా డెంగ్యూ తో పాటు విష జ్వరాలు ప్రబలుతూ ఉంటాయి. అందుకనే ప్రభుత్వ అధికారులు సిబ్బంది దోమలు నియంత్రించేందుకు వాటిని నాశనం చేసేందుకు ఈ సీజన్ లో చెరువులు చిన్నచిన్న కుంటల్లో నీటి నిల్వలు ఉండే ప్రదేశంలో గంబూసియా చేప పిల్లలను వదులుతుంటారు. ఇవి దోమల లార్వాను తిని పేరుగుతాయి. ఈ చేపలకు ఆకలి ఎక్కువ అందువల్ల కొంచెం వయసు వచ్చిన గంబూసియా చేపలు రోజుకు సుమారుగా 150 కి పైగా దోమల లార్వాలను తినగలవు, దీంతో దోమలు పెద్దగా అవ్వకముందే చనిపోతాయి ఈ గంబూసియా చేపలు తో దోమలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఆడ చేప 7 సెం.మీ. మగ చేప 4 సెం.మీ.ఉంటుంది. పిల్ల చేపలు 8 నుంచి 9 మి.మీ. వరకు ఉంటాయి. ఈ చేపలు నీటిలో వేగంగా కదులుతూ నీటిపై ఉండే జ్వరాలకు కారణమైన దోమల లార్వాను హరించి వేస్తాయి. దీని ద్వారా దోమల నియంత్రణ జరుగుతుందని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఖలీల్ భాషా,ఆరోగ్య కార్యకర్తలు సతీష్ కుమార్, పుల్లమ్మ, లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు శివ కామేశ్వరీ, అశ్వత్తమ్మ పాల్గొన్నారు.

# ఉల్లి, టమోటా పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలి

### పీసీసీ డెలిగేట్ వేలూరు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన పంటలు కు గిట్టు బాటు ధరలు లేక ముఖ్యంగా రాయల సీమ లో అనేక చోట్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ వేలూరు శ్రీనివాసులరెడ్డి అన్నారు రైతులు సాగు చేసిన పంటలు ఉల్లి టమోటా రైతులు తీవ్రంగా నష్ట పోయారు.రైతులు రాయలసీమ వ్యాప్తంగా టమోటా పంట సాగు చేస్తారు కిలో టమోటా ధర ఒక్క రూపాయి మాత్రమే ఉండటం తో రైతులు నష్ట పోయారన్నారు దసరా పండుగ సందర్భంగా ప్రతి ఏటా చీనీ ధరలు టన్ కు ముప్పై వేల రూపాయలు ఉండేది. ఈ సంవత్సరం టన్ చీనీ కాయల ధర పదకొండు వేల రూపాయలు ఉండటం వలన రైతులు పరిస్థితి దయనీయంగా ఉందన్నారు పాలకులు రైతులు పండించిన పంటలు పై దృష్టి పెట్టాలని కోరుతున్నామని. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమరావతి కి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో అంతే ప్రాధాన్యత రైతులు పండించిన పంటలు కు గిట్టు బాటు ధరలు కల్పించడంలోకూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

# పంట నమోదు తప్పనిసరి

### కడప జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు,బి.చంద్రా నాయక్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల వ్యవసాయ డివిజన్ లోని పులివెందుల మండలంలోని ఈ కొత్తపల్లి రైతు సేవా కేంద్రం లో జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్ లో సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదుకు ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉన్నదని తెలిపారు. అధిక వర్షాలకు, గాలు లకు అరటి పంటకు నష్టం సంభవిస్తే పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పరిహారం అందుతుందని తెలిపారు అలాగే స్థానిక గ్రామ రైతులతో ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు యూరియా కాకుండా ఇతరత్రా అవసరం అయినా ఎరువులను కూడా రైతు సేవా కేంద్రం ఇంచార్జి కి తెలియచేస్తే వాటిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు రైతులు యూరియాను పంటకు ఒకేసారి వేయకుండా దశల వారీగా వినియోగించుకోవాలని అన్నారు. యూరియాను మోతాదుకు మించి వాడినట్లు అయితే భూసారం దెబ్బతినడం మరియు దిగుబడిలో వ్యత్యాసం లేకపోడం, చీడ పీడీలు అధికమై దిగుబడి తగ్గే అవకాశం ఉంది అని తెలియచేసారు. కావున యూరియా కోసం రైతులు ఆందోళన చెందకుండా ప్రస్తుత అవసరాలకు మాత్రమే కొనుగోలు చేయాలని, రాబోవు పంట కాలానికి అన్ని ఎరువుల అవసరం అయిన మేరకు అందుబాటులో ఉంచుతామని తెలియచేసారు అనంతరం పులివెందులలో ఒక ప్రైవేటు ఎరువుల దుకాణాన్ని పరిశీలించి అక్కడ నిలువ ఉన్న యూరియా బస్తాలను డి బి టి నందు నిల్వ ఉన్న బస్తాలకు వ్యత్యాసం ఏమన్నా ఉన్నాయా అని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి ,రైతు సేవా కేంద్రం ఇన్చార్జి ఇంతియాజ్ పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ చేసిన శ్రీ వెంకటాద్రి స్వామి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం నందు మఠాధిపతి నివాసములో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి భక్తి,ముక్తి,జ్ఞాన మార్గము అనే పుస్తకాన్ని శుక్రవారం ఆవిష్కరించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం పూర్వపు మఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి జ్యేష్ట పుత్రుడు శ్రీ వెంకటాద్రి స్వాముల వారు.ఈ కార్యక్రమంలో శ్రీ సిద్దయ్య గారి మఠం మఠాధిపతులు శ్రీ చిన్న సిద్దయ్య స్వాములవారు మరియు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి శిష్యులు పాల్గొన్నారు.

# ఆదివారం సూర్య గ్రమణం లేదు

### పంచాంగ విశ్లేషకులు రామ్ కుమార్ శర్మ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ నెల 21 ఆదివారం అమావాస్య రోజు సూర్యగ్రహణం లేదని ప్రముఖ పురోహితులు పంచాంగ విశ్లేషకులు రామ్ కుమార్ శర్మ పలు విషయాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా తెలియజేస్తూమన భారతదేశంతో ఎక్కడ సూర్యక్రమణం లేదని మరియూ భాద్రపద అమావాస్య మహాలయ అమావాస్య పెత్తర్ల అమావాస్య వారి వారి ఆచారం ప్రకారం పెద్దలకు తర్పణాలు మొదలగు కార్యాలన్నీ యధాప్రకారం ఆచరించవచ్చని, చరవానిలలో యూట్యూల్ లలో ఆధారాలు లేని శాస్త్ర సమ్మతం. కాని విషయాలను ఎవ్వరూ పరిగణలోనికి తీసుకోరాదని, ఈ విషయమై ఎటు వంటి సందేహాలు అనవసరమని మహాలయ పేతర్ల అమావాస్య ఆచరింపదగినదని 'పుగహితులు రామ్ కుమార్ శర్మీ పులివెందుల నియో జకవర్గ ప్రజానీకానికి కలుగుతున్నటువంటి సందేహాలను వివరించి తెలిపారు.

# శ్రీ చక్ర సహిత అమ్మవారికి మొక్కులు చెల్లించిన భక్తులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం పురస్క రించుకొని అమ్మ వారికి విశేష పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా శుక్రవారం శ్రావణ మాస పురస్కరిం చుకొని తెల్లవారు జామున నుండి అమ్మ వారికి పంచా మృతాభిషేకం, సహస్రనామార్చన, లలిత సహ స్రనామం, గాయత్రి మంత్రో చ్చరణం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల మధు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొలంబడి కార్యక్రమంలో వరి పంట పరిశీలన , రైతులకు అవగాహన



### - మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దాదిరెడ్డిపల్లి గ్రామం నందు పొలంబడకార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి . రైతులు ఆరోగ్యకర పంటల పెంపకమును, క్రమం తప్పని పంటల పరిశీలన, మిత్ర పురుగుల సంరక్షణ మరియు రైతు సాధికారత వంటి ప్రధాన సూత్రాలను పాటించడానికి తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించడమే పొలంబడి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి వివరించారు. ఇండ్ గాప్ పొలంబడి కార్యక్రమాన్ని దాదిరెడ్డిపల్లి గ్రామంలోని వరి పంట వేసిన 30 మంది రైతులను ఎంపిక చేసి వారికి 14 వారాల శిక్షణా కార్యక్రమాన్ని రైతు పొలంలోనే పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించి మంచి ఆరోగ్యవంతమైన పంటను తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించుటకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో పాటు రైతులకు ప్రతి వారము శిక్షణా తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. పురుగు మందులు వాడకమును తగ్గించి మిత్ర పురుగులను సంరక్షించడం, పచ్చి రొట్టె ఎరువులు లేదా పీఎండీఎస్ విత్తనాల వాడకం ద్వారా 25% రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి మంచి దిగుబడిని మరియు ఆరోగ్యవంతమైన పంటను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేయబడిన రైతులు కమలాపురం రైతు సేవ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ నందు నమోదు చేసుకుంటారని ఈ కంపెనీ ద్వారా రైతుల పండించిన పంట విత్తనాలను లేదా ఉత్పత్తులను ఎఫ్ పి ఓ కంపెనీ వారు కొనుగోలు చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ప్రశాంతి, శ్రీలత మరియు రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం

**పేదల విద్యకు భంగం కలిగించొద్దు**

**నిరసన కార్యక్రమంలో - వైసిపి యూత్ లీడర్ శశిధర్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** వైఎస్‌ఆర్సిపి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసన, రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రతి పేద విద్యార్థికి అందుబాటులో ఉండాలనే సంకల్పంతో వైఎస్‌ఆర్సీపీ ప్రభుత్వం గతంలో ప్రారంభించిన మెడికల్ కళాశాలలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేటీ కరించడాన్ని తీవ్రంగా విమర్శించిన వల్లూరు మండల వైఎస్‌ఆర్సిపి యూత్ లీడర్ నిమ్మకాయల శశిధర్ రెడ్డి, వైఎస్‌ఆర్సిపి పార్టీ ఆదేశాల మేరకు, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాథ్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం కడప జిల్లాలోని అన్ని మండలాల వైఎస్‌ఆర్సిపి యూత్ లీడర్లు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు, వల్లూరు మండలంలో నిమ్మకాయల శశిధర్ రెడ్డి, జిల్లా వైసిపి జాయింట్ సెక్రెటరీ నాగ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, విష్ణు, ప్రవీణ్, స్థానిక వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కలిసి పులివెందులలో మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, పులివెందులలోని మెడికల్ కాలేజ్ దగ్గర నిరసన తెలిపారు, ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం, విద్య అందాలంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అవసరం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల కోసం, ముఖ్యంగా పేదల కోసం ఈ మెడికల్ కళాశాలలు స్థాపించబడ్డాయి, కానీ ఇప్పుడు వాటిని ప్రైవేటీకరించడం ప్రజా వ్యతిరేక చర్య. ఇది వ్యాపార ధోరణికి తలవంచిన తీరు అన్నారు,

## వెటర్నరీ కాలేజీలో ప్రారంభమైన అడ్మిషన్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాల నందు శుక్రవారం 2025-26 విద్యా సంవత్సరానికి గాను బివిఎస్‌సి, ఏహెచ్ విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల అసోసియేట్ డీన్, డాక్టర్ సి. హెచ్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఏపీ ఎంసెట్ ద్వారా వెటర్నరీ విశ్వవిద్యాలయం జరిపిన మొదటి కౌన్సిలింగ్ లో ప్రొద్దుటూరు పశు వైద్య కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థుల సర్టిఫికెట్లు తనిఖీ చేసి కళాశాల అడ్మిషన్ బృందం వారందరినీ అడ్మిట్ చేసుకున్నామని వివరించారు. మూడు రోజులు (19,20,21) జరిగే ఈ ప్రక్రియతో కళాశాల లో 2025 మొదటి విద్యా సంవత్సరం ప్రారంభం కానుందని, అందులో భాగంగా మొదటి రోజైన ఈ రోజు 22 మంది విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్ పొందారని తెలిపారు. ఈ కార్యాక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఇందిర, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ ఊర్మిళ, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శ్రావణి ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## దసరా బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీకి ఆహ్వానం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరగబోవు దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ చాటుకొండు వెంకట సుబ్రహ్మణ్యం ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బ్యాంక్ సాల్ట్ పథకాన్ని రద్దు చేయాలి

**ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలి - రణభేరిలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్**

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ప్రపంచ బ్యాంకుతో చేసుకొన్న ఒప్పందం సాల్ట్ పథకం వలన ప్రభుత్వ విద్యారంగం బలహీన పడుతుందని, తక్షణం ప్రభుత్వం సాల్ట్ పథకాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) చేపట్టిన రణభేరి రాష్ట్రవ్యాప్త ప్రచార జాత శుక్రవారం మధ్యాహ్నం పోరుమామిళ్ల కు చేరుకుంది. ఈ సందర్భంగా గిరినగర్ వద్ద నుండి జాతాకు స్వాగతం పలికి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మి రాజా, ఎస్.జయ చంద్రారెడ్డి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేస్తూ నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థిని తయారు చేయటం లక్ష్యంగా ప్రపంచ బ్యాంకు నుంచి 1860 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకుందని, ఈ అప్పు ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరచడమే ప్రధాన లక్ష్యంగా ఉందని విమర్శించారు. దీన్ని రద్దు చేయాల్సిన కూటమి ప్రభుత్వం యధాతథంగా కొనసాగిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలహీన పరుస్తున్నదని విమర్శించారు. సాల్ట్ పథకానికి సమాచారాన్ని, గణాంకాల్ని ఇవ్వటం కోసం అలాగే గిన్నిస్ బుక్ రికార్డుల కోసం ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురి చేయటం, పిల్లలకు అక్షరాలు చెప్పకుండా చేసేటువంటి ధోరణి వల్లే ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనే అంశాన్ని ప్రభుత్వం గమనించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాలు అన్నిటి నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో భోదనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంకు కు గణాంకాలు ఇవ్వటం ద్వారా



విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందా అని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయకపోతే ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అందులో భాగంగానే ఈ నెల 25వ తేదీ గుంటూరులో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బైరవ ప్రసాద్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.ఇబ్రహీం, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షురాలు డి.సుజాతారాణి, జిల్లా కార్యదర్శులు కుర్రా చెన్నయ్య, ఈరి బాల జోజి, డి.రవీంద్రుడు, సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహమ్మద్, మురళీకృష్ణ, సీనియర్ నాయకులు జయరామయ్య, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కె.ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, ఎ.డి.దేవదత్తం, పోరుమామిళ్ల, కాశినాయన, బి.కోడూరు మండల నాయకులు ఈశ్వర రావు, నాయబ్ రసూల్, ప్రశాంత్, గుర్రప్ప, కొండయ్య, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

# అపరిస్కృతంగా ఉన్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించండి

**87 కోట్ల ప్రాజెక్టును అటకెక్కించిన ఘనత జగన్మోహన్ రెడ్డి**

**జగన్మోహన్ రెడ్డి అలసత్వాలను ప్రశ్నిస్తున్న టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి-తెదేపా శ్రేణులు**

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలో అపరిస్కృతంగా ఉన్నటువంటి సమస్యలను పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించాలని పులివెందుల టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి తప్పిదాలను ప్రశ్నించే చర్యల్లో భాగంగా 87 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పులివెందులలో చేపట్టినటువంటి సిటీ మాల్ ఆగిపోయినటువంటి నిర్మాణ పనులను చూపిస్తూ పులివెందుల ప్రాంత ప్రజలకు 87 కోట్ల రూపాయల నిర్మాణ పనులను పూర్తి చేయలేని జగన్మోహన్ రెడ్డి తన భవిష్యత్తు అవసరాలను ఊహించుకొని 500 కోట్ల రూపాయలను వెచ్చించి విశాఖపట్నంలో ఋషికొండ ప్యాలెస్ ను ఆగమేఘాల మీద నిర్మించారని, 1978 నుండి వైయస్ కుటుంబాన్ని గెలిపిస్తూ వస్తున్నటువంటి పులివెందుల ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డి అపార ప్రేమకు ఇది నిదర్శనమని, పులివెందులకు ఎన్నో కోట్లు వెచ్చించారంటూ చేస్తున్నటువంటి అపోహ ప్రజలకు ఉన్నదని వాస్తవంగా చూస్తే క్షేత్రస్థాయిలో అరకుర నిధులతో అనాలోచిత నిర్ణయాలతో పులివెందుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన మొండి పట్టుదలను విడనాడి అసెంబ్లీలో




అడుగుపెట్టి తనను ఎన్నుకున్నటువంటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో వినిపించి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలని ఈ ప్రాంత ప్రజల తరఫున అభ్యర్థిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్,తూగట్ల సిద్ధారెడ్డి, షిరిడి సాయి స్కూల్ ఓబుల్ రెడ్డి, తుమ్మలపల్లి విశ్వనాథ్ రెడ్డి, మరియు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మహిళలు, పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని మున్సిపల్ కమీషనర్ రవి చంద్రారెడ్డి, ఉపజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈసీ మెంబర్, ప్రొద్దుటూరు ఐఎఏసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు స్థానిక టిబి రోడ్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు రెండు వారాలపాటు జరుగుతాయని, మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయడం అని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క లాభాలు మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని, తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని, మహిళా శక్తి సమాజ శక్తి కి పునాది అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమం యొక్క నినాదాలు. తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్తు, స్త్రీ శక్తి కుటుంబానికి సంతోషం, ఆరోగ్య అవగాహన సమాజాభివృద్ధి, ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి ఆధారం, ఆరోగ్యవంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన



సమాజానికి ఆధారం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల స్పెషలిటీ వైద్య చికిత్సలు చేస్తున్నామని, రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్. మరియు గర్భాశయ క్యాన్సర్లను, మహిళలు మరియు కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్సలను చేయడం, గర్భవతులను పరీక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్, వైద్యధికారి డాక్టర్ హిమబిందు, బి జె పి పట్టణ అధ్యక్షులు నరేంద్ర, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిపియంఓ శంకరయ్య, సి ఓ సుబ్బారెడ్డి, సూపర్ వైజర్ రాజారత్నం, అంగన్వాడీ సూపర్ వైజర్ శాంతకుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీసులకు సన్మానం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలసపాడు పోలీస్స్టేషన్లో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ లకు శుక్రవారం కలసపాడు పోలీస్స్టేషన్లో ఘనంగా పూలమాల శాలువాళ్ళతో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు బదిలీపై వెళ్తున్న హెడకానిస్టేబుళ్లు రామ గోవిందు భాస్కరరావు పోలీసులు విజయభాస్కర్ జగదీష్ బాబు సుబ్బరాయుడు సేట్టం శీను హుస్సేనయ్య తదితరులకు ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్యే విధులు ఆయన కుమారుడు నిర్వహించడం ఏ రాజ్యాంగం నిబంధన

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే విధులు ఆయన కుమారుడు నిర్వహించడం ఏ రాజ్యాంగం నిబంధన అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో ప్రజల ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి వయోభారం, అనారోగ్యానికి గురైతే ఆయన స్థానంలో ఆయన కుమారుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఎమ్మెల్యే తరపున విధులు నిర్వహించడం విడ్డూరంగా వుందన్నారు. గతంలో ఎన్నికల ముందు తాను చెప్పిన విధంగానే ప్రొద్దుటూరు లో వరదరాజులరెడ్డి ఎమ్మెల్యే గా గెలిస్తే ఆయన కుమారుడు నంద్యాల కొండారెడ్డి అధికారం చెలాయిస్తారని తాను తెలిపానని, దానికి కొండారెడ్డి తాను పాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకోనని ఆనాడు తెలిపారని గుర్తు చేశారు. కానీ కొండారెడ్డి అన్నా క్యాంటీన్ రికార్డుల పరిశీలన, తాత్కాలిక కూరగాయల మార్కెట్ పరిశీలన కమిషనర్ రవిచంద్రారెడ్డి సహకారంతో, ఇటీవలే కేంద్ర ప్రభుత్వ స్వస్థ్ భారత్ ముక్తి భారత్ అభియాన్ కూడా కొండారెడ్డే సూపరింటెండెంట్ రూపానంద్ తో కలిసి ప్రారంభించారని విమర్శించారు. అధికారులు కూడా ఆయనకు సహకరించడం సిగ్గు చేటన్నారు. ప్రొద్దుటూరు లో అధికారులు ఎమ్మెల్యే బదులు ఆయన కుమారుడు కొండారెడ్డికి రాజ్యాంగ నియమాలకు వ్యతిరేకంగా సహకరించడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీకి ప్రభుత్వ అధికారులు వత్తాసు పలకడం సరికాదన్నారు. అధికార పార్టీ నాయకుల సూచనలతో ఏ ప్రభుత్వ అధికారైనా తమ వైసీపీ శ్రేణులను కానీ, ప్రజా ప్రతినిధులను కానీ ఇబ్బందులకు గురి చేస్తే తాను రూపొందించిన బ్యాడ్ మెమెరీస్ బుక్ లో వారి పేరు చేర్చి తాము అధికారంలోకి వచ్చాక వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. కాగా గతంలో తనపై అసత్య ప్రచారం చేసిన టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కూడా వీటికి సమాధానం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, బలిమిడి వెంకట లక్ష్మి, అనిల్, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు జంగమయ్య, నాయకులు గంజికుంట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో మార్పు

### ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు
### ట్వీట్ చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 19 స్కూల్‌లకు దసరా సెలవుల తేదీలలో మార్పు చోటు చేసుకుంది సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు విత్ చేశారు పాఠశాలలకు దసరా సెలవులు ఈనెల 22వ తేదీ నుండి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని తన దృష్టికి వచ్చినదని మంత్రి పేర్కొన్నారు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి లోకేష్ పేర్కొన్న 12 రోజులు సెలవులు రానున్నాయి.

## సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యా రంగం నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన కూటమి నాయకులు – యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ ఎద్దేవా





**బద్వేల్ మేజర్‌న్యూస్ :** సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యా రంగం నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేర్పడ్డాక గాలికి వదిలేసినకూటమి నాయకులు అని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ చేపట్టిన రణభేరి రాష్ట్ర వ్యాప్త ప్రచార జాతా శుక్రవారం ఉదయం బద్వేల్ కు చేరుకుంది. జాతాకు యుటిఎఫ్ నాయకులతో పాటు డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా తదితర ప్రజాసంఘాల నాయకులు సాదర స్వాగతం పలుకుతూ జాతా పై పూల వర్షం కురిపించారు. అనంతరం బద్వేలు పట్టణ శివారులో ఉన్న భాకరాపేట వద్ద నుండి పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ బద్వేలు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకుని, అక్కడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే తమ ధ్యేయమని, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్యను అందజేస్తామని ప్రగాల్భాలు పలికి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నదని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, సాల్ట్ పథకం ఒప్పందం మేరకు సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. పాఠశాలల విలీనం పేరుతో వేలాది పాఠశాలను మూసివేసిన ప్రభుత్వం, వేలాది పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చివేసిందని ఆరోపించారు. ప్రతి ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఉన్న బడులను మూసివేస్తుంటే ఉపాధ్యాయుల నియమకాలు ఎలా చేపడతారని వారు ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని హామీలు గుప్పించిన కూటమి ప్రభుత్వం కనీసం ఉద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి రెండేళ్లు అవుతున్నా పిఆర్సీ అమలుకు కనీస చర్యలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నియమించిన 12వ పిఆర్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసి ఏడాది దాటినా నూతన చైర్మన్ ను నియమించకపోవడం దుర్మార్గమన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, జయచంద్రా రెడ్డి లు మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన ఆరు నెలల్లోగా ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలన్నింటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే చెల్లించిందని, చెల్లించాల్సిన మరో 30 వేల కోట్ల రూపాయల చెల్లింపులపై స్పష్టమైన వైఖరి లేదన్నారు. గత ప్రభుత్వంలో చెల్లింపులకు నోచుకోని డి.ఎ లపై ప్రతిపక్ష హోదాలో మొసలి కన్నీరు కార్చిన కూటమి పెద్దలు నేడు నాలుగు డి.ఎ లు చెల్లించకపోవడం వెనుక ఆంతర్యం ఏంటన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, టి.శివ ప్రసాద్, ఎస్.ఎజాస్ అహమ్మద్, డి.రవీంద్రుడు, మురళీ కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, వీరదాసరి క్రిస్టఫర్, పి.వి.చంద్రశేఖర్, పాలా శ్రీనివాసుల రెడ్డి, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండల అధ్యక్షులు పి.తిరుపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా ఆరోగ్యం కోసమే స్వస్థ్ వారి సశక్త్ పరివార్ అభియాన్

### ప్రభుత్వ వైద్యాధికారిణి, డాక్టర్ షేక్. రోషిణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మహిళల ఆరోగ్యం కోసమే స్వస్ట్ వారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ రోషిణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్యలు. పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్న సింగనపల్లె సచివాలయం నందు గ్రామ ఆరోగ్య కేంద్రంలో గురువారం ఈ కార్యక్రమం వైద్య మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండల వైద్యాధికారిణి షేక్. రోషిణి ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంతోపాటు దేశం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యముతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు, గర్భిణీ స్త్రీలు టీకాలు, ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని రక్తహీనత రాకుండా ఐరన్ మాత్రలు వేసుకోవాలని కోరారు. గర్భిణి స్త్రీలు పోషక విలువలు కలిగిన అన్ని ఆహార పదార్థాలను భుజించాలని అంగన్వాడి కేంద్రం నందు పోషక ఆహార కిట్టు ను తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ ఇవ్వాలని కోరారు.ఆడబిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ అభియాన్‌లో, మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపర్చే దిశగా ఎన్నో సేవలు కల్పిస్తున్నామన్నారు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కింద ప్రయోజనాల పంపిణీ, ఆయుష్మాన్ వయ వందన కార్డులు, పోషణ ట్రాకర్‌లో లబ్ధిదారుల నమోదు, ఆహారపు ప్యాకెట్ల పంపిణీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు, .అలాగే కిశోర్ బాలికలు రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు తల్లి మరియు శిశు రక్షణ కార్డుల జారీ వంటి కార్యక్రమాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు, మహిళలు, గర్భిణులు, చిన్నారులు వ్యాధి నిరోధక టీకాల వేయుంచుకోవాలి.ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలు ఆరోగ్యంగా ఎదగాలి అని సందేశం ఇచ్చారు. అనంతరం గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ హరిచందన, ఏఎన్ఎం చంద్రకళ, అంగన్వాడి టీచర్లు పద్మావతి,ఓబుళమ్మ, జయమ్మ,వరలక్ష్మి, సరోజ, వీర పద్మావతి, ఆశాకార్యకర్తలు, గర్భవతులు బాలింతలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోషకాహారం పై అవగాహన కార్యక్రమం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్వస్థ నారీ శక్తివంత కుటుంబం అభియాన్ లో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కాలేజీ ఎన్ఎస్‌ఎస్ యూనిట్ గోపవరం గ్రామంలో మహిళల కోసం మానసిక శుభ్రతా చైతన్యం మరియు పోషకాహారం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల నెలసరి ఆరోగ్యం, సమతుల ఆహారం, సరైన శుభ్రతా అలవాట్లు కుటుంబ శక్తివంతతకు ఎంత ముఖ్యమో వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. ఇందిర, డాక్టర్ త్రివేణి మరియు వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు శానిటరీ నాప్‌కిన్లు కూడా పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమం మహిళల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకునే స్ఫూర్తిని కలిగించి, వారి వ్యక్తిగత ఆరోగ్యం మరియు కుటుంబాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ ప్రసన్నకుమార్



**కడప ప్రతినిధి, మేజర్‌న్యూస్:** యువతీ,యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ తాళ్లూరి ప్రసన్నకుమార్ సూచించారు.సంస్థ కడప జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ మంచాల చెన్నయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో సమాజంలో జరుగుతున్న అరాచకాలు. యువత మత్తుపదార్థాలకు బానిస కావడంపై అవగాహన సదస్సు, సంస్థ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశానికి యువతీ యువకులే వెన్నెముకని తెలిపారు. సోషల్ మీడియాకు బానిసలు కాకుండా ఉండాలని ఉద్బోధించారు. మానవ హక్కుల గురించి అవగాహన కల్పించారు. హక్కులు అనుభవిస్తున్న వారు తమ బాధ్యతలను కూడా గుర్తించి వాటిని నెరవేర్చాలని సూచించారు. తమ సంఘం ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మారే సుకుమార్, పి. చాంద్ బాషా, ఆర్ట్స్ కాలేజీ, కోటిరెడ్డి మహిళా కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. తమ కరతాళ ధ్వనులతో కళాకారులను విద్యార్థులు ఉత్సాహపరిచారు.

# టిడ్కో గృహాలు అంటూ ప్రజలను మోసం చేసిన ఘనత టీడీపీ దే

### హౌసింగ్ కాలనీ నిర్మాణాలు పూర్తి అవ్వకపోవడానికి కారణం టీడీపీ నాయకులే

### బీటెక్ రవికి చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు నుంచి పులివెందుల హౌసింగ్ కాలనీ లో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## వైసిపి నాయకులు మండిపాటు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి హోదాలో జగన్ మోహన్ రెడ్డి హౌసింగ్ కాలనీ నిర్మాణాలు ప్రారంభించే నాటి ముందు రోజు అనగా 2020 డిసెంబర్ 24 వ తేదీ కోర్టులో కేసు వేసి దాదాపు ఏడాది పాటు ఆలస్యం చేసిన దుర్మార్గపు ఆలోచన తెలుగుదేశం పార్టీదే అని మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి లు బీటెక్ రవి నిన్నటి దినం మాట్లాడిన మాటలకు కౌంటర్ సమాధానం తెలిపారు.ఈ సందర్భంగా వారు పత్రికా ముఖంగా తెలియజేస్తూ దాదాపు కొత్త ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కాంట్రాక్టర్ లకు బిల్లులు చెల్లించకపోవడం తో రాక్రీట్ సంస్థ కోర్టుకు వెళ్ళింది అని కూటమి ప్రభుత్వం నిర్వాకం వలనే హౌసింగ్ నిర్మాణాలపై ఎటువంటి పురోగతి కనిపించలేదు, లబ్ధిదారుని వాటా క్రింద ప్రజల నుంచి సేకరించిన 35000 రూపాయలు మునిసిపల్ కమీషనర్ ఖాతాలో ఉందని, దాని వివరాలు కమీషనర్ ద్వారానే పత్రిక పరంగా ప్రజలకు తెలియచేస్తారని, ప్రజలకు పలు కాలనీ లు నిర్మించి వేల సంఖ్యలో గృహాలు నిర్మించి ఇచ్చిన ఘనత వైయస్ కుటుంబందే ప్రజల సొమ్మును తినే సంప్రదాయం మా పార్టీ కి లేదని,కదిరి కి వెళ్లే మార్గం లో టిడ్కో గృహాలు అంటూ కేవలం గుంతలు త్రవ్వి 20 వేల రూపాయలు సేకరించి ప్రజలను మోసం చేసిన ఘనత టీడీపీ వారిదే, ఆ లబ్ధిదారులకు తిరిగి డబ్బు చెల్లించింది కూడా జగన్ మోహన్ రెడ్డి హయాం లోనే అని గుర్తు చేశారు. దాదాపు 1600 ఇళ్లు పూర్తి అయ్యిన కూడా ప్రాథమిక అవసరాలకు మౌళిక సదుపాయాల కు నిధులు లేక పోవడంతో పేదలు నూతన గృహాల్లో చేరలేక ఇబ్బందులు పడుతున్నారు.దాదాపు 90 కోట్లతో మౌలిక సదుపాయాలు విద్యుత్, నీటి సదుపాయాలు, రోడ్లు ప్రతి ఇంటికి యూజిడి వ్యవస్థ కోసం జగన్ మోహన్ రెడ్డి దాదాపు 90 కోట్లు ఖర్చు చేస్తే కేవలం హౌసింగ్ కాలనీ లో యూజీడి నుంచి వ్యర్థాలు ఎస్టీపీ లోకి పంపించే వ్యవస్థ కోసం 24 కోట్లు అవసరం అవుతాయి అని అది కూడా కూటమి ప్రభుత్వం చేయలేక కల్లబొల్లి మాటలు చెప్పుతూ రాక్రీట్ సంస్థ పై మరొకరి పై ఆరోపణలు చేయడం దిక్కుమాలిన చర్య అని, ఇంతవరకు ఒక్క నయా పైసా కూడా పులివెందుల



ప్రాంతానికి విదల్చలేని చంద్రబాబు ప్రభుత్వం లో కేవలం ప్రజల్లో గుర్తింపు కోసం బీటెక్ రవి అన్నింటికీ ఒకటే మందు అన్నట్లు ప్రతి ఒకదానికి వైసీపీ ప్రభుత్వం కారణం అంటూ విమర్శలు చేయడం అలవాటు గా మారిందని, బీటెక్ రవి కి చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు నుంచి పులివెందుల హౌసింగ్ కాలనీ లో ఆగిపోయిన మౌలిక సదుపాయాలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకొని తరువాత విమర్శలు చేస్తే బాగుంటుందని ఎద్దేవా చేసారు. ఇకపోతే జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన వైద్య కళాశాల కు జాతీయ వైద్య కమిషన్ 50 సీట్లు మంజూరు. చేస్తే దాన్ని తిరస్కరించమని లేఖ పంపి పేదల కడుపు కొడుతున్న అసమర్థ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని,వైద్య కళాశాల లో ఆసుపత్రి ప్రధాన భాగమని , మెడికల్ కళాశాల గురించి బేసిక్స్ తెలుసుకుని బీటెక్ రవి మాట్లాడితే బాగుంటుంది అని, నిబంధనల మేరకే జిల్లా కలెక్టర్ నేతృత్వం లో కమిటీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేశారని, అర్హత లేకుండా ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదని నువ్వు చెప్పినట్లు ఒకే కుటుంబం లో భార్య భర్త కు ఉద్యోగం వచ్చినట్టు నిరూపిస్తే నువ్వు రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పుల్లారెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.వి.సత్యనారాయణను పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి,భాస్కర్ రెడ్డి,గీతారూత్,రాజేశ్వరి సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ అవార్డు గ్రహీత సత్యనారాయణ ఒక మంచి ఉపాధ్యాయుడు గానే కాకుండా,ఒక మంచి సామాజిక సేవకుడుగా కూడా కలసపాడు మండలంలో మంచి పేరున్న వ్యక్తి అని అన్నారు.అటువంటి ఒక మంచి ఉపాధ్యాయునికి అవార్డు వచ్చినందుకు మండలంలోని ఉపాధ్యాయులందరూ సంతోషిస్తున్నారన్నారు. ఆయన పనిచేసిన పాఠశాలలో మంచి ఉపాధ్యాయుడుగా పేరొందారన్నారు.కలసపాడు గ్రామంలో సుమారు లక్ష రూపాయలతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన సత్యనారాయణ అభినందనీయుడన్నారు. తదనంతరం సత్యనారాయణను శాలువ, పూలమాల, బహుమతులతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్ వలి,క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి. రమణయ్య,ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరెడ్డి,బి.ఎన్.వి ప్రసాద్, కమల్, జి.రమణారెడ్డి, శివారెడ్డి, వినోద్, నాగిరెడ్డి, బాలరాజు నాయక్, గురు ప్రసాద్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంగన పల్లెలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** సమాజ సేవ తమ వంతు బాధ్యతగా వాలంటీర్లు నిర్వహించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ –2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ పి వెంకటరమణ ఆధ్వర్యంలో గంగనపల్లెలో ప్రత్యేక శిబిరం ఏర్పాటుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు గ్రామ సేవలో నిమగ్నం కావాలని సూచించారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి మొక్కలు అందజేశారు. గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఏ మధుసూదన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గాను జాతీయ అవార్డుతో సత్కారం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎడ్యుకేషనల్ సెల్ చైర్మన్ డాక్టర్ ఆరికొండ ప్రతాప్ కుమార్ కి శుక్రవారం కడపలో జరిగిన రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ లో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో ఉండి ఉత్తమ సేవలు అందించినందుకు గాను నేషనల్ చైర్మన్ తాళ్లూరి ప్రసన్నకుమార్ అలాగే రాష్ట్రస్థాయి ప్రతినిధులు కడప అన్నమయ్య జిల్లాల ఉమ్మడి చైర్మన్ డాక్టర్ వి డేవిడ్ కళ్యాణి రాజ్ అలాగే రాయలసీమ వర్కింగ్ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా జాతీయ అవార్డును ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు. ఆరికొండ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ సంస్థలో చేరిన సంవత్సర కాలంలో నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ జాతీయ అవార్డును ఇచ్చి సత్కరించినందుకు నేషనల్ చైర్మన్ తాళ్లూరి ప్రసన్న కుమార్ కి కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల చైర్మన్ డాక్టర్ డేవిడ్ కళ్యాణ్ రాజ్ అలాగే రాయలసీమ వర్కింగ్ కమిటీ చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తాను పొందిన ఈ జాతీయ అవార్డుతో మణికంఠ ఉత్సాహంగా మరిన్ని సేవలు చేస్తానన్నారు.

## 22 నుంచి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మం డల కేంద్రంలో వెలిసి యున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దసరా ఉత్సవాలు ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వస్తున్న ట్లు ఆర్యవైశ్య అమ్మవారిశాల అధ్యక్షుడు అయ్యపు వెంకటసురేష్ బాబు తెలిపారు. అమ్మవారిశాల నందు ఆర్యవైశ్య సంఘం సభ్యులుచే దసరా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ 22 వ తేదీ నుంచి నుంచి అమ్మవారు రాజ రాజేశ్వరి, శ్రీ శారద దేవి, శ్రీ భవానీ దేవి, శ్రీ అన్నపూర్ణ దేవి, శ్రీ వనవి హరిణి దేవి, శ్రీ ధనలక్ష్మీ దేవి, శ్రీ బాలా త్రిపురసుందరి దేవి, శ్రీ సరస్వతీ దేవి, శ్రీ మహిషాసుర మర్దిని దేవి, శ్రీ గాయత్రీ దేవి, శ్రీ విజయలక్ష్మి దేవి, అలంకారంలో వుంటారని మరియు ఆరోజే గ్రామోత్సవం,షమీ దర్శనం, వసంతోత్సవం అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుంకు సురేష్ బాబు, కోశాధికారి,దుగ్గి శెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షుడు యాదాళ్ళ వెంకట సుబ్బయ్య, మహిళ మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి, ముచ్చర్ల శేషయ్య,సుంకు పెద్ద సిద్ధయ్య, నాగేశ్వర రావు, సుబ్బారావు, చిన్న సిద్ధయ్య, పబ్బతి నాగేశ్వర రావు, పత్తి వెంకటేశ్వర్లు, అమరావతి బ్రహ్మం, ఆర్యవైశ్య సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## స్కాన్ సెంటర్ల పనితీరును పర్యవేక్షించాలి

### కడప ఆర్డీవో జాన్ ఇర్విన్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న స్కాన్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము నందు కడప రెవిన్యూ డివిజన్ సబ్ డిస్టిక్ లెవెల్ అప్ప్రాప్రియేట్ అథారిటీ కమిటీ, అడ్వైజరీ కమిటీ సమావేశం కడప రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి పి.సి.పి.ఎన్.డి.టి. జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో లింగ వివక్షత పై చర్చించడం జరిగినది. కడప డివిజన్ పరిధిలోని స్కానింగ్ సెంటర్లను వాటి పనితీరును నిసితముగా పరిశీలించి, ఏ స్కాన్ సెంటర్స్ అయినా లింగ నిర్ధారణకు పాల్పడిన యెడల పి.సి., పి.ఎన్.డి.టి. చట్టానికిలోబడి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనుమానిత స్కాన్ సెంటర్స్ పై డెకయ్ ఆపరేషన్స్ నిర్వహించి తగుచర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు అంగన్వాడీ సెంటర్స్ పరిధిలోని గర్భవతులకు, వారి కుటుంబ సభ్యులకు గర్భస్థ పూర్వ,పిండ లింగ నిర్ధారణ చట్టం గురించి ఆడబిడ్డల ప్రాము ఖ్యత గురించి వివరించాలని తెలిపారు. ప్రజలకు ఈ చట్టము పై అవగాహన కల్పించాలన్నారు. స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ రబ్బానీ మాట్లాడుతూ ఆడబిడ్డ కలిగిన గర్భవతులు కాన్పు వరకు వారు ఎక్కడికి డెలివరీకి పోతున్నారు. స్కాన్ ఎక్కడ తీసుకొంటున్నారో గమనించాలన్నారు. ఏ.సీ.డీ.పీ.ఓ. శోభారాణి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ ద్వారా ఆడబిడ్డ ప్రాముఖ్యత, వివాహవయస్సు, బాల్య వివాహాలు గురించి ప్రజలకు అవగాన కల్పిస్తున్నారని తెలిపారు. పోలీసుల ద్వారా స్కూల్స్ నందు ఆడపిల్లను రక్షించండి ఆడపిల్లను చదివించండి గురించి అవగాహనా కల్పిస్తున్నామని పోలీస్ శాఖ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డేవిడ్ చక్రవర్తి రేడియోలజిస్ట్, డాక్టర్ బాలకృష్ణ చిన్నపిల్లల నిపుణులు, తాలూకా సీఐ రెడ్డప్ప, అడ్వకేట్ శ్రీకాంత్ ఏ.పి.పి, ఆర్తి హోమ్ స్వచ్చంధ సంస్థ నుండి రాఘవేంద్ర, భారత రత్న మహిళా మండలి శ్రీపతి, అడ్వకేట్ కిషోర్, డెమో భారతి, డీప్యూటీ డెమో రమణమ్మ, డీప్యూటీ హెల్త్ ఆఫీసర్ కుమారి, మానిటరింగ్ కన్సల్టెంట్ పాలేశ్వర రావు పాల్గొన్నారు.

## "ఛలో మెడికల్ కాలేజ్" నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన యువజన,విద్యార్థి విభాగ యువత



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి,కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ నరేన్ రామాంజుల రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం పులివెందుల మెడికల్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థి,యువజన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపట్టిన "చలో మెడికల్ కాలేజ్ " నిరసన కార్యక్రమానికి చెన్నూరు మండల యువజన విభాగ,విద్యార్థి విభాగ యువకులు పెద్ద సంఖ్యలో వాహనాలలో బయలుదేరినట్లు తెలియజేశారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శిని కలిసిన నూతన పట్టణ టిడిపి అధ్యక్షుడిగా చల్లా రాజగోపాల్ యాదవ్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కృషితో ప్రొద్దుటూరు పట్టణ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ శుక్రవారం స్ధానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలి




**కడప టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాస్థాయిలో ఉన్న సీడీపీఓ లకు ,సూపర్వైజర్ లకు కమ్యూనిటీ-బేస్డ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ అక్యూట్ మాల్న్యూట్రిషన్ పైన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం టాటా ట్రస్ట్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగినది. కమ్యూనిటీ ఆధారిత తీవ్ర పోషకాహార లోప నిర్వహణ కార్యక్రమం సి.ఎం.ఎ.ఎం టాటా వారి విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో సిఎంఎఎం గురించి 2 రోజుల ట్రైనింగ్‌లో భాగంగా శుక్రవారం బద్వేల్, చాపాడు, జమ్మలమడుగు, కడప, కమలాపురం, ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ల లోని సీడీపిఓ లు, సూపర్వైజర్ లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. 0 – 5 సం.ల పిల్లల్లో పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి పెరుగుదలను అంచనా వేసి,పోషకాహార ఆరోగ్య చికిత్స అందించి వారిని సాధారణ స్థాయికి తీసుకురావాలి. అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.ప్రోగ్రామ్ లో భాగంగా పది కీలక అంశాల ద్వారా నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ పీడీ పి.రమాదేవి,టాటా ట్రస్ట్ డాక్టర్ వీరభద్రుడు, అమరావతి, వరలక్ష్మి, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థి రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి

### ఆచార్య అల్లం శ్రీనివాసరావు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థులు రాజ్యాంగం చదివి అవగాహన చేసుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఆకాంక్షించారు. భారత ప్రభుత్వ కమీషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ(సి.ఎస్ టి.టీ) విద్యా మంత్రిత్వ శాఖ, ఉన్నత విద్యా శాఖ, న్యూఢిల్లీ ,వై.వీయూ.. అకడమిక్ అఫైర్స్ ఆధ్వర్యంలో "75 సంవత్సరాల భారత రాజ్యాంగం సాంకేతిక పద జాలంపై 2 రోజుల జాతీయ సదస్సు " ముగింపు సభ శుక్రవారం సాయంత్రం వై.వీ.యూ.లోని న్యూ అడ్మినిస్ట్రేషన్ భవనంలోని అన్నమాచార్య సెనేట్ హాల్లో నిర్వహించారు. వై వి యు రాజకీయ శాస్త్రం ప్రజా పరిపాలన విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ , నేషనల్ సెమినార్ లోకల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. రవీంద్ర సతీష్ బాబు అధ్య క్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు ఎలాంటి రక్షణ కల్పిస్తుందో ఇప్పటికీ చాలా మందికి తెలియకపోవడం బాధాకరమన్నారు. రాజ్యాంగాన్ని అవపోసన పట్టేం దుకు సరళమైన రీతిలో సాంకేతిక పదజాలాన్ని సమకూర్చి, సదస్సుల ద్వారా చైతన్యం చేస్తున్న కమీషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ(సి.ఎస్ టి.టీ)ని అభినందించారు. భారత రాజ్యాంగం పొలిటికల్ సైన్స్, హ్యూమానిటీస్ సబ్జెక్టులు చదివే వారిదే కాదని ప్రతి ఒక్కరూ చదవాల్సిందన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ఈ అవకాశాన్ని విద్యార్థులకు కల్పిస్తోందన్నారు. న్యూ ఢిల్లీ జామియా మిలియా ఇస్లామియా రాజకీయ శాస్త్ర విభాగం, ఫ్లోరిడా సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ నవేద్ జమాల్ విద్యార్థుల ముంగిటకు విస్తృతంగా భారత రాజ్యాంగాన్ని తీసుకు వెళ్లాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. సిఎస్.టి.టి. అసిస్టెంట్ డైరెక్టర్లు జె..ఎస్. రావత్ , షాజాద్ అహ్మద్ అన్సారీ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్ ల ప్రసంగాలు సమాచారయుతంగా, ప్రేరణాత్మకంగా ఉన్నాయన్నారు. సెమినార్ లోకల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. రవీంద్ర సతీష్ బాబు మాట్లాడుతూ రెండు రోజుల సదస్సు విజయవంతంగా ముగిసిందని, విద్యార్థులకు పరిశోధకులకు విలువైన సమాచారం ఇచ్చారని తెలిపారు. ఉదయం సదస్సు మొదటి సెషన్ లో వై వి యు స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఏజీ దాము చైర్ పర్సన్ గా వ్యవహరించగా వై వి యు పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సహ ఆచార్యులు డాక్టర్ సతీష్ బాబు" ప్రాక్టీస్ ఆఫ్ 75 ఇయర్స్ ఆఫ్ ఇండిపెండెన్స్ ఇన్ ఇండియా కాన్స్టిట్యూషన్ టెక్నికల్ టర్మినాలజీ అనే అంశంపై, హైదరాబాద్ మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ సయ్యద్ నజీవుల్లా " రీడింగ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఏ రైట్ పర్స్పెక్టివ్ "అనే అంశంపై, కుప్పం ద్రవిడ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎంసీ కేశవమూర్తి " లింగ్విస్టిక్స్ డిష్ జంక్షన్ ఇన్ పొలిటికల్ కమ్యూనికేషన్ అనే అంశంపై శాస్త్రీయ ఉపన్యాసం చేశారు. రెండో సెషన్లో వైవియు లా అండ్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ వై సుబ్బరాయుడు చైర్ పర్సన్ గా వ్యవహరించగా రాజమండ్రి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ కే సీతామాలక్ష్మి "ఇండియన్ లాంగ్వేజ్ ప్రొవిజన్స్ ఇండియన్ కాన్స్టి ట్యూషన్ అనే అంశంపై, కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల లెక్చరర్ డాక్టర్ వి ఎం రాజశేఖర్" టెక్నికల్ టెర్మినాలజీ ఇన్ ఇండియన్ కాన్స్టిట్యూషన్" అనే అంశంపై పరిశోధనాత్మక ఉపన్యాసం చేశారు. సదస్సులో పాల్గొన్న పరిశోధకు ల, విద్యార్థుల స్పందనను తీసుకున్నారు. అనంతరం రెండు రోజుల సదస్సులో పాల్గొన్న పరిశోధకులు అధ్యాపకులు, విద్యార్థులకు విసి ఆచార్య శ్రీనివాసరావు, అతిథులు సర్టిఫికెట్లను అందజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - కాచి చల్లార్చిన నీటిని తాగాలి

### ప్రభుత్వ వైద్యాధికారులు - డాక్టర్ షేక్. రోషిని - డాక్టర్ హేమలత







**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వర్షాకాలం కావున ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ షేక్.రోషిణి, డాక్టర్ హేమలత లు పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని చిన్న సింగనపల్లె ,నీలపురం విలేజ్ హెల్త్ కేంద్రం ల యందు స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంను వైద్యాధికారి డాక్టర్ రోషణి, మరియు డాక్టర్ హేమలత ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీలకు అన్నీ రకాల వైద్య సేవలు అందించారు ,స్త్రీలకు ఏ విధమైన ఆరోగ్య పరీక్షలు అవసరం అయినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని మరియు ప్రధాన మంత్రి జన్మదిన సందర్భంగా ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకొని, ఈ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని ఆదేశించడం జరిగినది. ఈ ప్రోగ్రాం ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అన్ని విలేజ్ హెల్త్ సెంటర్ లలో జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో గర్భవతులు బాలింతలకు చెకప్ , వ్యాధి నిరోధక టీకాలు వేయడం , అసంక్రమిత వ్యాధుల పరీక్షలు భాగంగా రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు 18 సంవత్సరాలు పైబడిన వారికి నిర్వహించడమైనది మరియు ఆయుష్మాన్ భారత్ లో భాగంగా పి ఎం జె ఏ వై కార్డ్ ఆన్లైన్, కౌమార బాలికలకు రక్తహీనత పరీక్షలు, రుతుక్రమ పరిశుభ్రత గురించి తెలియజేయుట జరిగింది పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం గురించి అంగన్వాడీ సూపర్ వ్యైజర్ వరలక్ష్మి తల్లులకు తెలియజేయుడ మైనది. ఈ కార్యక్రమంలో, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ ,విజయ కుమారి, శాంతకుమారి ,సూపర్ విసర్స్ శివగాంగరాజు, సువర్ణ, మల్లేశ్వరమ్మ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హరి చందన, ఇలావర్ని,సౌభాగ్యలక్ష్మి, పూజ,సుధ, హరిప్రియ, ఏ ఎన్ మ్స్ చంద్రకళ, శివ కుమారి,సుభద్ర, చెన్నకృష్ణమ్మ, ప్యారి, రెడ్డి కుమారి, ఆశా కార్య కర్తలు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు